ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
శనివారం 07-03-2026 పేజీలు : 16

# గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందాలి

-- అర్హులకు సంక్షేమ పథకాలు చేరేలా అధికారులు కృషి చేయాలి

వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



7 పేజీలో...

# ప్రపంచంతో పోటీపడేలా నగరాన్ని అభివృద్ధి చేస్తాం..

## ఎకో హిల్ పార్క్‌లో బర్డ్స్ ఏవియరీ ని ప్రారంభించిన సీఎం

హైదరాబాద్, మార్చి 6 (విజన్ ఆంధ్ర) : కొత్వాలగూడలో ఎకో హిల్ పార్క్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. బుద్వేల్ లే అవుట్తో కలిపే రేడియల్ రోడ్-2 ఇంటర్ఛేంజ్కు శంకుస్థాపన చేసిన సీఎం. హాజరైన శాసనమండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మల్లు రవి, ఎంఎల్ఏ లు ప్రకాష్ గౌడ్, మల్ రెడ్డి రంగా రెడ్డి, సీఎం మాజీ సలహా దారు వేం నరేందర్ రెడ్డి, hmda ఉన్నతాధికారులు. ఎకో హిల్ పార్క్ ను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి ఎకో హిల్ పార్క్ ప్రారంభోత్సవం లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, సినిమా షూటింగ్ ల కోసం విదేశాలకు పోతున్నారు..

హైదరాబాద్ కంటే సుందరమైన నగరం దేశం లోనే లేదు..

మంచి ప్రభుత్వం ఉంటే ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేసుకోవచ్చు., చంద్రబాబు, వైఎస్ సమయంలో నగరానికి కృష్ణా, గోదావరి నీళ్లు నగరానికి తీసుకువచ్చారు.,



2 పేజీలో...



# నిర్లక్ష్యానికి నిదర్శనం.. విరిగిపోయిన బోర్డు

-శిథిలావస్థలో కొత్లపూర్ క్రీడా మైదానం

మర్పల్లి మార్చ్ 06 (విజన్ ఆంధ్ర) వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలోని కొత్లపూర్ గ్రామంలో గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన క్రీడా ప్రాంగణం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. క్రీడా ప్రాంగణం చుట్టూ ముళ్ళ పొదలు పెరిగిపోవడంతో పాటు విషసర్పాలకు ఆవాసంగా మారిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.క్రీడలను అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ లక్ష్యంతో నిర్మించిన ఈ ప్రాంగణం ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురై పాడైపోయింది. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్రీడా సామగ్రి చాలా వరకు విరిగిపోవడంతో

2 పేజీలో...

# కొత్తగట్టు శివారులో భారీ చోరీ...

## 15 విద్యుత్తు మోటార్లను ఎత్తుకెళ్లిన గుర్తుతెలియని వ్యక్తులు...



6 పేజీలో...

# పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు మోటివేషన్

**అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**

**తుంగతుర్తి ఎస్ఐ క్రాంతి కుమార్**

6 పేజీలో...

# పచ్చదనం,పరిశుభ్రతలో భాగస్వామ్యం కావాలి

-పజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

-మున్సిపల్ చైర్ పర్సన్, ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు

కోదాడ, మార్చి 06 (విజన్ ఆంధ్ర): కోదాడ పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు కోరారు.

9 పేజీలో...

# దౌల్తాబాద్‌లో ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



నర్సాపూర్ 6 మార్చి (విజన్ ఆంధ్ర) నియోజకవర్గంలోని హత్నూర మండల్ దౌల్తాబాద్ లో శుక్రవారం నాడు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ్య కసాల లోని డీసీమ్స్ ఫెర్టిలైజర్ షాపు ను తనికి చేసి ఫెర్టిలైజర్ బుకింగ్ అప్ లోని యూరియా బుకింగ్ గురించి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు యూరియా బుకింగ్ లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎరువుల దుకాన్దారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లో జిల్లా వ్యవసాయ అధికారీ శివ ప్రసాద్ ఏడిఏ రామ దేవి మండల వ్యవసాయ అధికారీ శ్రీనివాస్ రావు వ్యవసాయ విస్తరణ అధికారులు రమేష్,మహేందర్, మనీషా లు మరియు రైతులు ఫెర్టిలైజర్ డీలర్స్ ఉన్నారు. తధాన అనంతరం మంగాపూర్ గ్రామంలోని సిసి రోడ్లు అండర్ రానేజీ మోరీల గురించి గ్రామ అభివృద్ధి కార్యకల్పాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ గ్రామ సందర్శనల్లో సర్పంచులు మాజీ ఎంపిటిసిలు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

మర్కుక్, మార్చి 06 (విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో బబ్బురి చంద్రమౌళి అకాల మరణం చెందగా విషయం తెలుసుకున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వార్డ్ సభ్యులు అనిల్ కు మనో ధైర్యం కల్పించారు, వారితో పాటు గ్రామ సర్పంచ్ ర్యాకం యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండల అధ్యక్షులు కనకయ్య గౌడ్, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం గౌడ్, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బబ్బురి రాములు గౌడ్, భాలనరసయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

## నిర్లక్ష్యానికి నిదర్శనం.. విరిగిపోయిన బోర్డు

ఉపయోగించలేని పరిస్థితి ఏర్పడింది. అలాగే ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన బోర్డు కూడా విరిగిపోయి పడిపోవడానికి సిద్ధంగా ఉండటంతో ఎవరైనా ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్రీడా ప్రాంగణం మొత్తం ముళ్ళ పొదలు చెత్తా చెదారంతో నిండిపోయి దరిద్రంగా తయారైంది.

ఇక ఈ ప్రాంగణం కొందరు మందుబాబులకు అడ్డాగా మారిందని, సాయంత్రం సమయాల్లో యువత క్రీడలు ఆడాల్సిన స్థలం అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి క్రీడా ప్రాంగణాన్ని శుభ్రం చేసి మరమ్మతులు చేపట్టి గ్రామీణ క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రణాళికాబద్ధంగా చదివి విజేతలుగా నిలవాలి



### మోడల్ స్కూల్ విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందించిన టీచర్ ఉబ్బపల్లి సైదులు

మిర్యాలగూడ, మార్చి 6 (విజన్ ఆంధ్ర) రానున్న పదవ తరగతి పరీక్షలకు ప్రణాళికా బద్దంగా చదివి విద్యార్థులు విజేతలుగా నిలవాలని మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం తుంగపాడు లో గల మోడల్ స్కూల్లో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న సైదులు తమ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందించగా ఆయన విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. తమ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు చేయూతనందించేందుకు పరీక్ష సామాగ్రిని సైదులు అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు సైతం ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా చదువుకొని ఎదగాలన్నారు. 100% ఉత్తీర్ణత సాధించడంతోపాటు జిల్లాలోనే తమ ఆదర్శ పాఠశాలను ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోటి, కొండల్, రవీంద్ర, విద్యాసాగర్, షమీం, సావిత్రి, విజయలక్ష్మి గోపి జగన్, వెంకటాచారి తదితరులు ఉన్నారు.

# ప్రపంచంతో పోటీపడేలా నగరాన్ని అభివృద్ధి చేస్తాం..

నాటి నిజాం నవాబు ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య తో వరదల నివారణకు మూసి పైన నిర్మాణాలు చేపట్టారు.. వికారాబాద్ లో నిజాం నవాబు మెడిసిన్ ప్లాంట్ లు నాటారు.. ఉస్మానియా హాస్పిటల్,గోల్కొండ,అసెంబ్లీ లాంటి చారిత్రాత్మక కట్టడాలు హైదరాబాద్ లో ఉన్నాయి.. హైదరాబాద్ ఆక్రమణలు, చెత్తతో నిండిపోయింది గొప్ప సుందరమైన నగరం హైదరాబాద్ .. నగరాన్ని మంచి గా చేస్తానంటే వాళ్ళు ఒప్పుకోవడం లేదు.. మేము చేయలేదు నువ్వు చేయొద్దని అంటున్నారు వాళ్లకు ఫార్మ్ హౌస్ లు వచ్చాయి.. నగరాన్ని మంచిగా చేసుకోవడానికి మన ప్రజా ప్రతినిధులను విదేశాలకు పంపాం.. విమానాశ్రయం కట్టే సమయంలో కొంత వ్యతిరేకత వచ్చింది..కానీ ఇప్పుడు పెద్ద ఆస్తి గా మారింది.. మూసి మురికి లో బతకాలని ఎవరు అనుకోరు..

శంషాబాద్ బుల్లెట్ ట్రైన్ హాబ్ గా మారబోతుంది .. బెంగళూరు,అమరావతి,చెన్నై కి ఇక్కడి నుంచే బుల్లెట్ ట్రైన్ సౌకర్యం రాబోతుంది., కొత్త ప్రాజెక్ట్ లు వచ్చినప్పుడు కొందరికి ఇబ్బంది ఉంటుంది.. వాళ్ళను అనాథలను చేయమని అన్నారు. భూమి,ఇల్లు కోల్పోతున్న వారిని ఆదుకుంటాం.. నిర్వాసితులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం.. ప్రపంచం లోనే గొప్ప నగరం గా తీర్చి దిద్దుతాం..

ట్రంప్, ఎలాన్ మాస్క్ లాంటి వాళ్ల సంస్థలు ఇక్కడికి రాబోతున్నాయి..

గొప్పగా అభివృద్ధి చేస్తుంటే కొందరు అడ్డుపడుతున్నారు..

అక్క చాలా కాలం మంత్రిగా పనిచేసింది..ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంటే వాళ్ళ ను వీళ్లను తీసుకొచ్చి విమర్శిస్తుంది..

అక్క కుటుంబానికి 40 సంవత్సరాలు అండగా ఉన్న ప్రాంతం అభివృద్ధి జరుగుతుంటే అడ్డుకుంటున్నది..

ఏం చేసినా కేటిఆర్ అడ్డు పడుతున్నాడు..

హైదరాబాద్ లో ముసి రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేస్తాం..

మూసి పక్కన నైట్ ఎకనామిని ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తాం..

ఆయా నియోజకవర్గం లో నే ప్రభుత్వ స్థలాలను చేసి ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తాం ,పేదలకు రేషన్ కార్డులు మంజూరు చేశాం..సన్న బియ్యం ఇస్తున్నామని, ఇందిరమ్మ చీరల్లో ఆడ బిడ్డలు పాలపిట్టల్లా మెరిసిపోతున్నారు.. గతంలో ఇచ్చిన బతుకమ్మ చీరలను పిట్టలు కొట్టడానికి వాడారు.. ఈసారి ఇందిరమ్మ చీరలను మరో రంగులో ఇస్తాం.. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవాలి..అని స్పష్టం చేశారు.

# లాయర్ల రిలే నిరాహార దీక్షకు బీజేపీ సంఘీభావం..

**=సీఐ ఇంద్రసేనారెడ్డిని సస్పెండ్ చేయాలి.**

**=బీజేపీ రామగుండం ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి.**



గోదావరిఖ మార్చి-06(విజన్ ఆంధ్ర) : గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష రెండో రోజుకు చేరింది. సీఐ ఇంద్రసేనారెడ్డి న్యాయవాదులపై దురుసుగా ప్రవర్తించి దాడికి ప్రయత్నించారని ఆరోపిస్తూ లాయర్లు ఈ దీక్ష కొనసాగిస్తున్నారు. ఈ దీక్షకు మద్దతుగా శుక్రవారం బీజేపీ రామగుండం ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి సంఘీభావం తెలిపారు.

పార్టీ శ్రేణులతో కలిసి దీక్షా శిబిరాన్ని సందర్శించి న్యాయవాదులకు మద్దతు ప్రకటించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఐ ఇంద్రసేనారెడ్డి హిట్లర్‌లా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కొందరు రాజకీయ నాయకులు ఆయనకు మద్దతు ఇస్తున్నారని విమర్శించారు. ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల సమయంలో పలువురు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కూల్చివేతల సమయంలో కూడా చాలా మంది ఆయన తీరుతో మానసిక ఒత్తిడికి గురయ్యారని అన్నారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు, సాక్ష్యాలు తమ వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. తక్షణమే సీఐ ఇంద్రసేనారెడ్డిని విధుల నుంచి తప్పించాలని ఆమె బహిరంగంగా డిమాండ్ చేశారు. న్యాయవాదుల పోరాటానికి పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు...

కార్యక్రమంలో సీనియర్ నాయకులు పిడుగు కృష్ణ మరియు మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, మెరుగు నరేష్ గౌడ్,ఊరగొండ అపర్ణ, మామిడి వీరేశం, రాజ్ కుమార్ చారి, జక్కన బాలు,కళ్యాణ్, తడగొండ నరసన్న, అంకరి భరత్,సునీల్, బుంగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.న

# రామగుండంలో "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"కు శ్రీకారం..

**=నగర పరిశుభ్రతపై ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్‌కు ప్రాధాన్యం**

**=ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, మేయర్ మహంకాళి స్వామి పచ్చజెండా ఊపి ప్రారంభం.**




గోదావరిఖని మార్చి-06(విజన్ ఆంధ్ర) : అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"ను శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, మేయర్ మహంకాళి స్వామితో కలిసి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ సిబ్బంది సమన్వయంతో పని చేస్తే అభివృద్ధి పనులు వేగంగా పూర్తి కావడంతో పాటు సంక్షేమ పథకాలు అర్హులకు చేరుతాయని అన్నారు. మార్చి 6 నుంచి 15 వరకు ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్ నిర్వహించి నగర పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని వార్డు అధికారులకు సూచించారు.

మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ... నగరంలో ఈ కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేసేందుకు రోజువారీ షెడ్యూల్ రూపొందించినట్లు తెలిపారు. ఇందులో రోడ్లు, కూడళ్ల శుభ్రత, మురుగు కాలువల పూడిక తొలగింపు, గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల క్లియరెన్స్, కార్యాలయాల పరిశుభ్రతతో పాటు ప్రజల్లో అవగాహన కోసం 2కే, 5కే రన్ వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో సింగరేణి, ఎన్‌టీపీసీ, ఇతర ప్రభుత్వ రంగ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, వాలంటీర్లు, విద్యార్థులు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బందితో కలిసి నగర అభివృద్ధికి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , కార్పొరేటర్లు , నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎస్ ఇ గురువీర , ఎ సి పి శ్రీహరి , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, మెప్మా టి ఎం మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో సానిటరీ ప్యాడ్స్ పంపిణీ



జిన్నారం మార్చ్ 05 (విజన్ ఆంధ్ర న్యూస్) :జిన్నారం జిన్నారం మున్సిపల్ నాలుగ వార్డులో నెలకొన్న విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కారానికి చర్యలు చేపట్టారు. కౌన్సిలర్ స్వప్నరాజేందర్ రెడ్డి సమస్యను వెంటనే ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లగా ఎమ్మెల్యే విద్యుత్ అధికారులను,మున్సిపల్ చైర్మన్ జనార్దన్, వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డిని ఆదేశించారు. వెంటనే నాలుగ వార్డులో ఉన్న సమస్యను గుమ్మడిదల విద్యుత్ ఏడి దుర్గాప్రసాద్ దగ్గరుండి పరిష్కారం చేశారు. నూతన విద్యుత్ ట్రాన్స్ ఫర్, కేబుల్ కి వెంటనే మంజూరి ఇస్తానని తెలిపారు. స్థలం చూపిస్తే వెంటనే ట్రాన్స్ ఫారం ఏర్పాటు చేస్తామన్నారు. దీనితో ఐదు సంవత్సరాలుగా నాలుగవ వార్డులో వున్న ఓవర్ లోడ్ సమస్య తీరుతుందని తెలిపారు. సమస్యపై చురుకుగా స్పందించిన కౌన్సిలర్ స్వప్నరాజేందర్ రెడ్డి ని వార్డు ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో గాండ్ల శ్రీనివాస్,బాలుచారి, విద్యుత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో చెలరేగిన మంటలు...

### ... కిరాణా దుకాణం బూడిద

### రాత్రికి రాత్రే భస్మమైన షాప్... లక్ష్మణ్‌కు భారీ నష్టం..

మర్పల్లి మార్చ్ 06 (విజన్ ఆంధ్ర): వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలోని కోటమ్మర్పల్లి చౌరస్తాలో గురువారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం సంభవించి కిరాణా దుకాణం పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ... దుకాణ యజమాని లక్ష్మణ్‌కు రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో వైర్లు కాలుతున్న వాసన రావడంతో షాప్ వద్దకు వెళ్లాడు. షట్టర్ వైపు నుంచి పొగలు రావడం గమనించి వెంటనే షట్టర్ తెరిచి చూడగా లోపల మంటలు చెలరేగి కనిపించాయి. దీంతో లక్ష్మణ్ పలువురికి ఫోన్ చేసి షాపు కాలిపోతుందని తొందరగా సమాచారం ఇచ్చారు.ఘటనను గమనించిన ఇరుగు పొరుగు యువకులు వెంటనే అక్కడికి చేరుకుని నీటి బకెట్లతో మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. మరోవైపు కొందరు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. అయితే మంటలు వేగంగా వ్యాపించడంతో షాప్‌లో ఉన్న సరుకులు, ఫ్రిడ్జ్, ఇతర సామాగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి.సమాచారం అందుకున్న ఫైర్ ఇంజన్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే అప్పటికే భారీ ఆస్తి నష్టం సంభవించినట్లు తెలిపారు. ఫ్రిడ్జ్ వద్ద వైరింగ్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు.

ఈ ఘటనలో తీవ్రంగా నష్టపోయానని సుమారుగా రెండు లక్షల పైగా



# నేతాజీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 6 మార్చి 2026 : కల్వకుర్తి పట్టణ కేంద్రంలో మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాస్ చంద్రబోస్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మరియు టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నేతాజీ సుభాస్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశాన్ని ప్రేమించాలి, సమాజానికి సేవ చేయాలని యువతకు పిలుపునిచ్చారు. “మీరు నాకు రక్తం ఇస్తే -- నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను” అంటూ దేశ స్వాతంత్ర్యం కోసం యువతను ఉద్యమంలోకి తీసుకొచ్చిన మహానేత నేతాజీ సుభాస్ చంద్రబోస్ స్ఫూర్తి నేటి తరాలకు మార్గదర్శకమని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన మహానేతల్లో నేతాజీ సుభాస్ చంద్రబోస్ అగ్రగణ్యుడని పేర్కొన్నారు. ఆయన ధైర్యసాహసాలు, త్యాగం, దేశభక్తి భారత యువతకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. నేతాజీ స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్ ద్వారా స్వాతంత్ర్య పోరాటానికి కొత్త ఊపునిచ్చారని, ఆయన ఆశయాలు దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ నేతాజీ చూపిన మార్గంలో నడవాలని యువతకు పిలుపునిచ్చారు. అలాగే మిత్ర ఫౌండేషన్ వారు తమ సేవా కార్యక్రమాల ద్వారా పేద మరియు మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉంటూ 100 కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేసుకోవడం అభినందనీయం అని అన్నారు. కల్వకుర్తి పట్టణ కేంద్రంలో నేతాజీ సుభాస్ చంద్రబోస్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం యువతకు స్ఫూర్తినిచ్చే చర్యగా కొనియాడుతూ, మిత్ర ఫౌండేషన్ కార్యక్రమాలు ఇంకా పెద్ద ఎత్తున కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ ఫౌండర్ కుడుముల చంద్రకాంత్ రెడ్డి, అధ్యక్షులు కుకుడాల శ్రీకాంత్ నేత, ఫౌండేషన్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..

### -పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో సన్నాహక సమావేశం

### -మార్చి 6--15 ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌లో ప్రజాప్రతినిధులు పాల్గొనాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,మార్చి-06(విజన్ ఆంధ్ర)

99 రోజుల కార్యక్రమాన్ని అధికారులు ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పనిచేస్తూ విజయవంతం చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో 99 రోజుల కార్యక్రమ అమలు పై నిర్వహించిన సన్నాహక కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నూతనంగా గెలిచిన స్థానిక నాయకులకు ప్రజలలో మంచి పేరు సుస్థిరం చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని, మార్చి 6 నుంచి మార్చి 15 వరకు జరిగే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ లో స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

కౌన్సిలర్ లకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పారిశుధ్య సంబంధించి చేయాల్సిన పనులు చైర్ పర్సన్ దృష్టికి తీసుకొని వస్తే వెంటనే వాటిని పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. మున్సిపల్ పరిధిలో పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేస్తామని, ఏ ఫైల్ తిరస్కరించిన స్పష్టమైన కారణం తెలియజేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. 99 రోజుల కార్యక్రమంలో చివరి వరకు ప్రజా ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, వైస్ చైర్ పర్సన్ ముస్కాన్ నాజ్ , పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న జీతాలను చెల్లించండి..

### - ఎంపీడీఓ కి వినతిపత్రం అందజేసిన గ్రామ పంచాయతీ కార్మికులు

కుకునూరుపల్లి, మార్చి 06,విజన్ ఆంధ్ర : పెండింగ్ లో ఉన్న బకాయి జీతాలు వెంటనే చెల్లించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు భోగి సాయి కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం కుకునూర్ పల్లి మండల ఎంపీడీవో రాంప్రసాద్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భోగి సాయికుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు ప్రతినెల 5 వ తేదీ లోపు ఇవ్వాలని, బకాయి జీతాలు చెల్లించాలని, సబ్బులు నూనెలు ఇతర వస్తువులు ఇవ్వాలని, ఆన్ లైన్ లో అందరి పేర్లు నమోదు చేయాలన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గాల బెదిరింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సిఐటియు అమ్ముల బాలనర్సయ్య, గ్రామపంచాయతీ కార్మికులు నాగరాజు, నరహరి, రవి, నవీన్ కుమార్, లక్ష్మి, లక్ష్మణ్, భిక్షపతి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# తృటిలో తప్పిన పెను ప్రమాదం

కేశంపేట మండల ప్రతినిధి విజన్ ఆంధ్ర 07 కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామ పరిధిలో మారుతీ స్విఫ్ట్ కారు. మరియు బూలోరో రెండు వాహనాలు ఢీకొన్నాయి. ఈ రెండు వాహనాలు ఖైర్ ఖాన్ పల్లి గ్రామానికి చెందిన డిప్యూటీ సర్పంచ్ దాన్సింగ్ నాయక్ మరియు కూరగాయల మార్కెట్‌కు తరలించే



వాహనము ఎండీ జహంగీర్ కు సంబంధించిన వాహనాలు. దాన్సింగ్ నాయక్ స్వల్ప గాయాలు కావటం వలన ఆసుపత్రికి తరలించడం

# 4.50 కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

### - ప్రజల సౌకర్యార్థం ఖానాపూర్ అభివృద్ధి మా ప్రభుత్వ లక్ష్యం



ఉట్నూర్, మార్చి 06, (విజన్ ఆంధ్ర) : ఉట్నూర్ మండలం పులిమడుగు బ్రిడ్జి పనులు ప్రారంభించిన నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. ముందుగా టెంకాయ కొట్టి కాంట్రాక్టర్, ఇంజనీర్ లకు పలు సూచనలు చేశారు, 4.50 కోట్లతో నిర్మిస్తున్న ఈ బ్రిడ్జి పనులు వర్ష కాలంలోపు పూర్తి చేయాలని, నాణ్యతతో నిర్మించాలని, ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రం అంతటా రోడ్లు, భవనాలు, వంతెనలు ప్రజల సౌకర్యార్థం త్వరితగతిన నిర్మిస్తూ అభివృద్ధికి అడుగులేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు , అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**- సర్పంచ్ పత్తి నర్సింలుయాదవ్**

**దామరకుంట లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు**



మర్కుక్, మార్చి 6 (విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం దామరకుట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిర్మల్ రెడ్డి, సర్పంచ్ పత్తి నర్సింలుయాదవ్ మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో 3.వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళా సాధికారత లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించగా మహిళా మహిళల చేతుల్లోనే కుటుంబ ఆర్థిక స్థితిలో బాగుంటాయనే లక్ష్యంతో ప్రభుత్వ పథకాలను మహిళల పేరిటనే కేటాయిస్తున్నట్లు చెప్పారు. అలాగే కొత్త రేషన్ కార్డుల మంజూరుతో పాటు పాత కార్డులలో సభ్యులను చేర్చి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అంతే కాకుండా పంట రుణమాఫీ రైతు భరోసా. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు. 500 కే గ్యాస్ సిలిండర్. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పత్తి నర్సింలుయాదవ్, ఉపసర్పంచ్, దేవి విజయ రమేష్, వార్డు సభ్యులు, రాజబోనా రమేష్, బక్కల ప్రభు, బక్కల సంజీవ, వనం శ్రీశైలం, పత్తి భానుచందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క రమేష్, రాజబోయిన ఐలేని, చీరబోయిన ఆనంద్, న్యాలపల్లి పరమేష్, మాదరి బాలరాజ్, అశోక్, జట్ట నరసింహులు తిప్పరపోయిన బాల నరసింహులు, ఆకుల రాజు, జిట్ట బాలచంద్రం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చదివిన పాఠశాల అభివృద్ధికి కంకణం కట్టుకున్న ఎమ్మెల్యే



**- నందిగామ ప్రభుత్వ పాఠశాల నిర్మాణంలో రెండవ అంతస్తు స్లాబ్ పనులకు పూజలు నిర్వహించిన సర్పంచ్,ప్రముఖులు**

నందిగామ:మార్చ్ 06(విజన్ ఆంధ్ర న్యూస్) : తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతూ కంకణం కట్టుకొని అణగారిన జీవితాల్లో అక్షర జ్ఞానం పెంపొందించడానికి విద్యకు పెద్దపీట వేస్తున్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సేవలు ఊరూర ప్రశంసల జల్లు కురిపిస్తున్నాయి. శుక్రవారం నందిగామ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిర్మాణంలో భాగంగా రెండవ అంతస్తు స్లాబ్ పనులకు స్థానిక సర్పంచ్ కొమ్ము కృష్ణ,ఉప సర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్,షాద్ నగర్ ఏఎంసీ డైరెక్టర్ నర్సింలు,మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి,గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులతో కలిసి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సేవలను కొనియాడారు. తాను చదువుకున్న పాఠశాలలో ఎమ్మెల్యే సొంత నిధులతో హై స్కూల్ నిర్మాణం చేపట్టడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి, వార్డుసభ్యులు అగ్గిప్రసాద్,శివగళ్ళ సురేష్, బొమ్మగల్ల నర్సింలు,నరసింహులు సుమలత, నాయకులు కుందారం వెంకట్ రెడ్డి,జంగయ్య గౌడ్,చించేటి శివకుమార్ గౌడ్,శివగల్ల సతీష్ ఎర్రగారి రమేష్,తడకల జంగయ్య,నరేందర్ రెడ్డి,రామచంద్రి,ఏపూరి ఆనందం, తదితరులు ఉన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే గ్రామం సుభిక్షం

**- సర్పంచ్ కొమ్ము కృష్ణ**

**నందిగామలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికకు శ్రీకారం**

**- గ్రామంలో పరిసరాలు పరిశుభ్రం చేసిన ప్రజాప్రతినిధులు**



నందిగామ:మార్చ్ 06(విజన్ ఆంధ్ర న్యూస్) : పరిసరాల పరిశుభ్రతతోనే గ్రామం సుభిక్షంగా ఉంటుందని గ్రామంలోని ప్రజలందరూ తమ తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ కొమ్ము కృష్ణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నందిగామ మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ కొమ్ము కృష్ణ,ఉప సర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్,వార్డుసభ్యులు,అధికారులు, ప్రముఖులతో కలిసి గ్రామంలోని పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఐదు దశల్లో జరిగే ఈ కార్యక్రమాల్లో సంక్షేమం,పిల్లల భద్రత,డ్రగ్స్ కు అడ్డుకట్ట వేయడం,రైతు సంక్షేమం,విద్య, క్రీడలు, పర్యావరణ పరిరక్షణ,పరిసరాల పరిశుభ్రత వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. నందిగామ గ్రామపంచాయతీ పరిసరాలను శుభ్రం చేసిన చెత్తను ట్రాక్టర్ లో వేసి క్లీన్ అండ్ గ్రీన్ కు నాంది పలికారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ నర్సింలు, కాంగ్రెస్ సీనియర్ నేత జిల్లెల్ల బాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి,వార్డు సభ్యులు అగ్గిప్రసాద్,శివగల్ల సురేష్, బొమ్మగళ్ళ నర్సింలు,మాజీ పిఏసీఎస్ డైరెక్టర్ కుందారపు వెంకట్ రెడ్డి,నాయకులు చించేటి కృష్ణ గౌడ్,బంట్రపు జంగయ్య గౌడ్,చించేటి శివకుమార్ గౌడ్,ఎర్రగారి రమేష్,ప్రవీణ్ కుమార్ రెడ్డి,శివగల్ల సత్తిపండు,తడకల జంగయ్య,నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఐసిడిఎస్ సూపర్ వైజర్ గా హేమలత

నల్లబెల్లి,మార్చి6(విజన్ ఆంధ్ర): నల్లబెల్లి ఐసిడిఎస్ సూపర్ వైజర్ గా కె హేమలత గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో సూపర్ వైజర్ గా పనిచేసిన అరుణ బదిలీపై నర్సంపేటకి వెళ్లడంతో ఆమె స్థానంలో సంబంధిత శాఖ ఉన్నతాధికారుల ఆదేశాను సారము బాధ్యతలు చేపట్టినట్లు ఆమె తెలిపారు. అదేవిధంగా రుద్రగూడెం సెక్టర్ సూపర్ వైజర్గా అదనపు బాధ్యతలు సైతం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

# గోరెంట్ల రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి..

**అంబేద్కర్ విగ్రహం వద్ద బి ఆర్ ఎస్ శ్రేణుల అర్ధనగ్న నిరసన**

తుంగతుర్తి మార్చి 6( విజన్ ఆంధ్ర ) తుంగతుర్తి మండలం



కరివిరాల కొత్తగూడెం గ్రామంలో కొత్తగూడెం--గోరెంట్ల రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ నాయకులు అర్ధనగ్న నిరసన ప్రదర్శన నిర్వహించారు. కొత్తగూడెం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య (మాజీ ఎంపీపీ) మాట్లాడుతూ, గతంలో కెసిఆర్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ ప్రతిపాదనతో ఈ రోడ్డు మంజూరైనదని తెలిపారు. అనంతరం కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో గెలిచిన ఎమ్మెల్యే మందుల సామేల్ హడావుడిగా శంకుస్థాపన చేసినప్పటికీ, రెండు సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు పనులు ప్రారంభం కాకపోవడం దురదృష్టకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే తుంగతుర్తి మండలంలోని తుంగతుర్తి, వెంపటి, తూర్పుగూడెం, బందరామారం, గుండెపురి, బందరామారం గ్రామాల రోడ్డు పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యేను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మట్టిపెల్లి శ్రీశైలం, సర్పంచ్ మేడదుల రమేష్, ఉపసర్పంచ్ మహేష్, నాయకులు సిమ్మద్రి, కరుణాకర్, కేశవరెడ్డి, సత్యనారాయణ, పాపులు, సందీప్, ప్రవీణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యచరణ ప్రణాళికను ప్రారంభించిన సబ్ కలెక్టర్

బాన్సువాడ మార్చ్ 6 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లి"ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక"లి లో భాగంగా నిర్వహించబడుతున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని శుక్రవారం బాన్సువాడ పురపాలక సంఘ కార్యాలయం లో సబ్ కలెక్టర్ కిరణ్మయి కొప్పిసెట్టి ప్రారంభించారు. ఈ సందర్భం గా సబ్ కలెక్టర్ కిరణ్మయి కొప్పిసెట్టి, మున్సిపల్ ఛైర్పర్సన్ విజయ కాసులవార్, వైస్ ఛైర్పర్సన్ రేష్మా బేగం, కౌన్సిలర్లు, ప్రజా ప్రతి నిధులు మెప్మ అర్పిలు కలిసి ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికను విజయవంతం గా అమలు చేయాలని లిప్రతిజ్ఞలి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. పట్టణం లో పారిశుధ్య నిర్వహణ మెరుగుదల, ప్లాస్టిక్ నిషేధం అమలు, చెత్త వర్గీకరణ, డ్రైనేజీ శుభ్రత, పచ్చదనం పెంపు వంటి కార్యక్రమాల ను ఈ 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం 06-03-2026 నుండి 12-06-2026 వరకు కొనసాగనుందని తెలిపారు. పట్టణ అభివృద్ధి కోసం ప్రజల సహకారం ఎంతో అవసరమని, మున్సిపాలిటీ చేపట్టే కార్యక్రమాల కు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బాన్సువాడ మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ నూతన గృహ నిర్మాణ పనులకు భూమిపూజ

## - బర్దీపూర్ గ్రామ సర్పంచ్ కోట్ల భాస్కర్



డిచ్‌పల్లి, మార్చి 6 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ కార్యక్రమం యదావిధిగా కొనసాగుతుందని బర్దీపూర్ గ్రామ సర్పంచ్ కోట్ల భాస్కర్ అన్నారు. ఇందిరమ్మగృహ నిర్మాణ రెండో విడతలో భాగంగా గ్రామంలోని 7వ వార్డుకు చెందిన సత్తూరు పద్మ అనే మహిళలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడంతో శుక్రవారం భూమిపూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఇళ్లు లేని వారికి ఇందిరమ్మ గృహనిర్మాణం మంజూరు చేయడం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇంటిస్థలం ఉండి, ఇల్లు లేని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ వసంత్‌రావు, వార్డు సభ్యులు కవిత సందీప్, జమున తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



పాపన్నపేట మార్చ్ 6, విజన్ ఆంధ్ర : మండల కేంద్రంలోని శుక్రవారం నాడు శ్రీ సాయి పాఠశాలలో చిన్నారి బాలలు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించడం జరిగింది. ఐదవ తరగతి విద్యార్థులు కలెక్టర్ గా నిశాంత్ రెడ్డి, డి ఈ ఓ గా కార్తికేయ మండల విద్యాధికారిగా మన్విత్, ప్రిన్సిపాల్ గా ప్రణతి, కరెస్పాండెంట్ గా ఆదిల్ మరికొందరు విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మహేష్, యాజమాన్యం నరేష్, శివ, భాస్కర్, ఉపాధ్యాయులు వినోద్, శివాని,రాజ్యలక్ష్మి, సింధూర,చైతన్య శాంత, శ్రుతి,వర్ష ,స్వాతి, పూజిత, పాల్గొన్నారు, అనంతరం సమావేశం ఏర్పాటు చేసి వారి వారి అభిప్రాయాలు, అనుభవాలు పంచుకోవడం జరిగింది.

# ప్రజా పాలన -- పట్టణ ప్రణాళిక

### అయిజ పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాము

### మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్, కమిషనర్ సైదులు



అలంపూర్ మార్చి 6 (విజన్ ఆంధ్ర) ని ప్రజా పాలన-పట్టణ ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల పారిశుద్ధ కార్యక్రమం శుక్రవారం అయిజ పట్టణంలో ఘనంగా ప్రారంభించబడింది. ఈ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ సైదులు ఆధ్వర్యంలో అయిజ పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్, వైస్ చైర్మన్ మాల నరసింహులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్,వైస్ చైర్మన్,కౌన్సిలర్లు, మున్సిపాలిటీ సిబ్బంది చీపుర్లు పట్టుకొని స్వయంగా పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి పారిశుద్ధతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా చేపట్టిన 99 రోజుల పారిశుద్ధ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసి పట్టణంలోని అన్ని వార్డుల్లో శుభ్రత కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ అయిజ పట్టణాన్ని పరిశుభ్రమైన, ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అయిజ మున్సిపాలిటీకి చెందిన 20 వార్డుల కౌన్సిలర్లు, మున్సిపాలిటీ మేనేజర్, ఏఈ, టౌన్ ప్లానర్లు, మున్సిపాలిటీ సిబ్బంది, వివిధ స్థాయిల అధికారులు పాల్గొన్నారు.

# కనీస విద్యా ప్రమాణాలు ప్రతి విద్యార్థికి అందించాలి...

### - విద్యా శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, మార్చి-06(విజన్ ఆంధ్ర) జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించేందుకు ఉపాధ్యాయులు చేపట్టిన చర్యల వల్ల జిల్లాలో మంచి పురోగతి సాధించామని తెలిపారు. ఇదే స్ఫూర్తితో మరింత మెరుగైన ఫలితాల కోసం కృషి చేయాలని సూచించారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు వీక్లీ ప్లాన్ ప్రకారం ప్రతి మండలంలో పాఠశాల తనిఖీలు నిర్వహించి కనీసం 80 శాతం పూర్తి చేయాలని అన్నారు. తనిఖీలు నాణ్యతతో నిర్వహించి చెక్‌లిస్ట్ ప్రకారం ప్రతి అంశాన్ని పరిశీలించి నివేదిక తయారు చేయాలని తెలిపారు. విద్యార్థుల విద్యా స్థాయిని నిజాయితీగా నమోదు చేయాలని, తప్పుడు వివరాలు ఇవ్వకుండా ఉండాలని హెచ్చరించారు. బట్టీ పద్ధతులకు బదులుగా పిల్లలతో పరస్పర చర్చల ద్వారా విషయ పరిజ్ఞానం పెంపొందించేలా బోధన జరగాలని సూచించారు. గణితం ప్రమాణాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, రోజూ ఒకటి నుంచి రెండు గంటలపాటు రీడింగ్ స్కిల్స్ మరియు గ్రహణశక్తి పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. 6--7వ తరగతి విద్యార్థులకు బేసిక్స్ బలోపేతం చేసేందుకు ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, 8--9వ తరగతి విద్యార్థులపైనా శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు అందించిన కొత్త కంప్యూటర్లను వినియోగిస్తూ విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అందించాలని, పాఠశాలల్లో ఉన్న పాత సామాన్లు, స్టోరేజ్ వస్తువులను తొలగించాలని కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, అకాడమిక్ మానిటరింగ్ అధికారులు పిఎం. షేక్ మండల విద్యా ధికారులు , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు , సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సారపాకలో ప్రగతి ప్రణాళిక విజయవంతం చేయాలి



భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 06,(విజన్ ఆంధ్ర ): జిల్లా బూర్గంపాడు మండలం మేజర్ గ్రామపంచాయతీ అయినా సారపాక ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ సారపాక మేజర్ గ్రామపంచాయతీ పక్కాగా అమలు చేయాలని సర్పంచ్ కిషోర్ నాయక్ పంచాయతీ ఈవో మహేష్ ఉప సర్పంచ్ రమేష్ పిలుపునిచ్చారు శుక్రవారం హెల్త్ సూపర్వైజర్లు అంగన్వాడి టీచర్లు ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు సమావేశం నిర్వహించారు సమీక్ష సమావేశంలో వారు ది శానిద్దేశం చేశారు ఫలితాలే లక్ష్యంగా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లే లాగా సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో మహేష్ సర్పంచ్ కిషో నాయక్ ఉపసర్పంచ్ కన్నదార రమేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు పక్కగా అమలు పై నిర్లక్ష్యం తగదు ఎంపీడీఓ వెంకయ్య గౌడ్

శంకర్ పల్లి, మార్చి 06,(విజన్ ఆంధ్ర ): శంకర్ పల్లి మండల కార్యలయంలో అభివృద్ధి అధికారి ఎంపీడీఓ వి. వెంకటయ్య ఆధ్వర్యంలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక అమలుపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం, అలసత్వం సహించబోమని ఈ సందర్భంగా ఆయన అధికారులను కఠినంగా హెచ్చరించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరేలా సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.

సమావేశానికి పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, రూరల్ వాటర్ సప్లై విభాగానికి చెందిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, వెటర్నరీ డాక్టర్లు, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు,





పంచాయతీ కార్యదర్శులు మరియు ఇతర శాఖల అధికారులు హాజరయ్యారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చిస్తూ ప్రతి అంశంపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు వంటి ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద సోక్ పిట్స్ నిర్మాణం, నీటి సంరక్షణ పనులు మరియు గ్రామ మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని తెలిపారు.

అదే విధంగా వనమహోత్సవం కార్యక్రమం, గ్రామాల్లో శానిటేషన్ నిర్వహణ మరియు పన్నుల వసూలు అంశాలపై కూడా సమీక్షించారు. ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎంపీడీఓ వెంకటయ్య స్పష్టం చేశారు

## విద్యార్థులకు చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

- దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య
- విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత




నల్లబెల్లి, మార్చి6(విజన్ ఆంధ్ర ) : విద్యార్థులకు చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి,సామాజిక వేత్త బట్టు సాంబయ్య అన్నారు.మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో శుక్రవారం పదవతరగతి విద్యార్థినిలకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పరికి రత్నంతో కలిసి ఆయన పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....విద్యార్థులు అందరూ కష్టపడి చదివి తమ బంగారు భవితకు పునాది అయినటువంటి పదవ తరగతి పరీక్షలు బాగా రాసి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. రాష్ట్ర స్థాయిలో ర్యాంకు తీసుకువచ్చి పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావడంతో పాటు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాక్షించారు.పరీక్ష ఫలితాల్లో జిల్లాలో మొదటి ర్యాంకు సాధించిన వారికీ రూ. 5116,రెండవ ర్యాంకు సాధించిన వారికీ రూ. 3116 అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి సునీత, పాఠశాల ఉపాధ్యాయునీలు తదితరులు పాల్గొన్నారు

## మహిళా దినోత్సవం వేడుకల్లో విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం



ములుగు, మార్చి 6 2026 (విజన్ ఆంధ్ర) : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని లియో క్లబ్ హైదరాబాద్ మెడిక్స్ ఆధ్వర్యంలో ములుగు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ గవర్నర్ లయన్ అమరనాథ్ రావు పాఠశాల హెడ్మాస్టర్‌తో కలిసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జాప్తి సింగపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం కూడా నిర్వహించారు. చిన్నారుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అమరనాథ్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన లియో క్లబ్ హైదరాబాద్ మెడిక్స్ ప్రెసిడెంట్ లియో డాక్టర్ వినయ్, లియో 320 డి సర్వీస్ కోఆర్డినేటర్ లియో అరుణ్, ఇంచార్జీలు లియో చింటూ, లియో శ్రీనివాస్, లియో శివతేజ, లియో శ్రీ సాయిలను పలువురు అభినందించారు.

# కొత్తగట్టు శివారులో భారీ చోరీ...

### 15 విద్యుత్తు మోటార్లను ఎత్తుకెళ్లిన గుర్తుతెలియని వ్యక్తులు...

విజన్ ఆంధ్ర :శంకరపట్నం: కొత్తగట్టు గ్రామ శివారులో ఎస్సారెస్పీ మెయిన్ కెనాల్ కు రైతులు బిగించిన 15 మోటార్లను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకుపోయి భారీ చోరీకి పాల్పడినట్లు బాధిత రైతులు బోరున విలపిస్తూ తెలిపారు. బాధిత రైతులు మాట్లాడుతూ వ్యవసాయం కోసం సాగునీటి అవసరాల నిమిత్తం ఎస్సారెస్పీ మెయిన్ కెనాల్ కు కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం, కొత్తగట్టు శివారులో 15 విద్యుత్ మోటార్లను బిగించుకొని ,కొత్తగట్టు గ్రామ రైతులు, సైదాపూర్ మండలం, వెన్నంపల్లి గ్రామానికి చెందిన రైతులు పంట పొలాలను సాగుచేసుకొని, తమ కుటుంబాలను పోషించుకుంటున్నామని, గుర్తుతెలియని వ్యక్తులు ఒకేసారి 15 విద్యుత్తు మోటార్లను చోరీ చేసి రైతులకు తీరని అన్యాయం చేశారని, బోరున విలపించారు. మోటార్ల చోరీపై కేశవపట్నం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధిత రైతులు తెలిపారు. ఇప్పటికైనా కేశవపట్నం, సైదాపూర్



పోలీసులు స్పందించి రాత్రి వేళల్లో గస్తీలు నిర్వహించి చోరీకి పాల్పడుతున్న వ్యక్తులను పట్టుకొని రైతులకు న్యాయం చేసి తమ పంటలను కాపాడాలని రెండు మండలాల రైతులు కోరుచున్నారు.

# పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు మోటివేషన్

### అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

### తుంగతుర్తి ఎస్ఐ క్రాంతి కుమార్

తుంగతుర్తి, మార్చి 6( విజన్ ఆంధ్ర )పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి ఎస్ఐ క్రాంతి కుమార్ సూచించారు. జిల్లా ఎస్పీ నర్సింహ ఆదేశాల మేరకు తుంగతుర్తి పోలీసుల ఆధ్వర్యంలో మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరుచుకుని దాన్ని సాధించడానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా, ఒత్తిడిని దూరం చేసుకుని మనసుపెట్టి చదవాలని చెప్పారు.పాఠ్యాంశాలలో ఎలాంటి సందేహాలు ఉన్నా ఉపాధ్యాయులను



అడిగి తెలుసుకోవాలని సూచిస్తూ, శ్రద్ధతో మరియు ఆసక్తితో చదివితే ఏ లక్ష్యమైనా సాధించవచ్చని తెలిపారు. పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి తాము చదువుతున్న పాఠశాలకు, బోధిస్తున్న ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.విద్యార్థులు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరాలని ఈ సందర్భంగా ఎస్ఐ క్రాంతి కుమార్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పగడ్బందీగా గ్రామాలలో అమలుచేయాలి

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పగడ్బందీగా గ్రామాలలో అమలుచేయాలి
-మండల పరిషత్ లో అన్ని శాఖల అధికారులతో సమావేశ కార్యక్రమం
గంభీరావుపేట మార్చి 6 (విజన్ ఆంధ్ర)

గంభీరావుపేట మండల కేంద్రంలోరాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 6వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక, కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని శుక్రవారం రోజున తహసిల్దార్ మారుతీ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక పై మండలంలో నిర్వహించాల్సిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మండల పరిషత్ కార్యాలయంలో సంబంధిత, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓ వైద్య అధికారుల, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, అన్ని గ్రామాల నుండి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, నిర్ణీత కాలపరిమితిలో లక్ష్యాలను సాధించాల్సిన బాధ్యత అధికారులపై ఉ



ందని వెల్లడించారు.

ఇట్టి సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు. ఎంపీ ఓ సుధాకర్, మండల విద్యాధికారి చంటి గంగారం, సి హెచ్ ఓ రమేష్,హౌసింగ్ ఏఈ భవ్య రావు, తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు నాణ్యమైన పౌష్టికహారం అందించాలి. -సర్పంచ్ మల్లు గారి పద్మ

గంభీరావుపేట మార్చి 6 (విజన్ ఆంధ్ర):గంభీరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం రోజునఅంగన్ వాడి కేంద్రాలలో చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ సూచించారు. మండల కేంద్రంలోని నాలుగు అంగన్ వాడి సెంటర్లను పర్యవేక్షించారు. అంగన్ వాడి కేంద్రాలలోని వంటగదిలను పరిశీలించారు. సర్పంచ్ మాట్లాడుతూ.. అంగన్ వాడి కేంద్రాలను గర్భిణీలు బాలింతలు పిల్లలు వినియోగించుకోవాలన్నారు. అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందించే కోడిగుడ్లు బాలామృతం, అన్నం ఇతర పోషకాహారాన్ని సక్రమంగా అందించాలని, టీచర్లు సమయపాలన పాటించాలని,సెంటర్లలో ఎమన్నా సమస్యలు తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు భాగ్యలక్ష్మి, శ్రావణి, రాధ, శోభారాణి ఆయాలు పాల్గొన్నారు.



## ఈ నెల 8న శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి..

బోధన్, మార్చి 06(విజన్ ఆంధ్ర) : బోధన్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ని నిర్వహించడం జరుగుతుందని సబ్ కలెక్టర్ వికాస్ మహాతో శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 8న ఆదివారం సేవాలాల్ మహారాజ్ జయంతి పురస్కరించుకొని పట్టణంలోని 1వ వార్డు, రుద్ర కన్స్ట్రక్షన్స్ ప్రక్కన ప్రెస్ కాలనీ లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విచ్చేస్తున్నారని వివరించారు. నియోజకవర్గ బంజారా సేవాలాల్ ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## చెట్లకు నీళ్లు పోసిన సర్పంచ్ అందే రమేష్



బాన్సువాడ మార్చి 6 (విజన్ ఆంధ్ర). బాన్సువాడ మండల పరిధిలోని తాడుకుల్ గ్రామ సర్పంచ్ అందే రమేష్ శుక్రవారం చెట్లకు నీళ్లు పోయడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం 99 డేస్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు గ్రామపంచాయతీ భవనాన్ని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరు పాల్గొన్నారు.

పేదల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇండ్లు.....

తాడుకోలు గ్రామంలోని బొల్లం అనుష కు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు అందే రమేష్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు నిర్మాణం కోసం ముగ్గు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గోపాల్ రెడ్డి కామారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ములికి పండరి, కారోబార్ బైరబోయిన గోపి, కొత్త దత్తు, గుల రమేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అదనపు సోలిసిటర్ జనరల్ బోధన్ పర్యటన...

బోధన్, మార్చి 06(విజన్ ఆంధ్ర) : భారతదేశ అదనపు సోలిసిటర్ జనరల్,పార్లమెంట్ మాజీ సభ్యులు కనక మేడల రవీంద్ర కుమార్ శనివారం బోధన్ లో పర్యటించనున్నారు. బోధన్ బార్ అసోసియేషన్ లో న్యాయవాదులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొంటారు. అనంతరం బోధన్ శివారులోని కమ్మ సంఘము ఆవరణలో కాకతీయ చేయుత చారిటబుల్ ట్రస్ట్ చే నిర్వహిస్తున్న విద్యార్థి వసతి గృహాన్ని పరిశీలించడం తో పాటు ట్రస్ట్ నిర్వాహకులు, విద్యార్థులతో సంస్థాగత విషయాలు,పనితీరుగురించి స్వయంగా పరిశీలించనున్నారు.

# కత్రం చారిటబుల్ ట్రస్ట్ వైద్య సేవలు ప్రశంసనీయం..

### సర్పంచ్ వట్టుకూటి నాగయ్య

చిలుకూరు మార్చి 06: ( విజన్ ఆంధ్ర ) : కత్రం ఆరోగ్యసేవ" ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో ప్రత్యేక ఆర్థోపెడిక్ వైద్య శిబిరం నిర్వహించారు. బేతవోలు సర్పంచ్ వట్టికూటి నాగయ్య క్యాంప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో అన్నిదానాల్లో

కన్నా ఆరోగ్యదానమే మిన్న అన్నారు. సమాజంలో ఎంతో మంది ధనవంతులు ఉన్నా అందరిలోనూ సేవగుణం ఉండదని, కానీ కత్రం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీకాంత్ రెడ్డి సామాన్య కుటుంబంలో పుట్టి ఉన్నతంగా ఎదిగినా మూలాలను మరువకుండా తన చుట్టూ ఉన్న వారికి సేవ చేయడం ప్రశంసనీయమన్నారు. సామాజిక బాధ్యతగా ప్రజారోగ్యం కోసం కత్రం శ్రీకాంత్ రెడ్డి చేస్తున్న ఆరోగ్యసేవలు అభినందనీయమన్నారు. ఆయన సేవలను మరింతగా విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ వైద్యశిబిరంలో మొత్తం 231మంది వైద్య సేవలు పొందారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. శిబిరానికి వచ్చినవారికి



నిర్వాహకులు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్థో సర్జన్ డాక్టర్ పుట్టా వెంకటేష్, డాక్టర్ కావ్యశ్రీ, బేతవోలు ఉప సర్పంచ్ ఏడుకొండలు, కత్రం చారిటబుల్ ఫౌండేషన్ సభ్యులు రామాంజనేయులు, కత్రం ఆరోగ్య సేవ కో-ఆర్డినేటర్ గౌతం రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ వీడీసీ సమావేశాన్ని నిర్వహించాలి...

బోధన్, మార్చి06 (విజన్ ఆంధ్ర) : బోధన్ వీడీసీ సమావేశాన్ని తొందరలో నిర్వహించాలని పట్టణ రెడ్డి కా సంఘం ఆధ్వర్యంలో వీడీసీ అధ్యక్షులు గంగాధర్ రావు పట్వారి కి వినతిపత్రం అందజేశారు. శుక్రవారం పట్టణంలోని వీడీసీ అధ్యక్షుల నివాసంలో ఆయనను రెడ్డి కా సంఘం ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. వీడీసీ కమిటీ ఏర్పాటు అయినప్పటినుండి సమావేశం ఏర్పాటు చేయలేదని తొందరలో కమిటీ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించాలని వినతిలో కోరారు. సాయి రెడ్డి, గుమ్ముల అశోక్ రెడ్డి, రుద్ర సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



# కొత్త గట్టు లో అప్పుల బాధతో మహిళ ఆత్మహత్య..

### గ్రామంలో విషాదం...

విజన్ ఆంధ్ర :శంకరపట్నం: కొత్తగట్టు గ్రామంలో ఓ మహిళ అప్పుల బాధతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం, కొత్తగట్టు గ్రామానికి చెందిన తణుకు స్వప్న కుటుంబ సభ్యులు రైస్ మిల్ యజమానులు కావడంతో, 2021/2022 సంవత్సరములు తమకు చెందిన రైస్ మిల్లుకు ప్రభుత్వము సీఎంఆర్ వడ్లను దిగుమతి చేయగా అప్పుడు కురిసిన వర్షాలకు వడ్లు పూర్తిగా తడిసి నష్టం రావడంతో, ప్రభుత్వము వడ్లను తిరిగి చెల్లించాలని, తమ రైస్ మిల్లులను సీట్ చేయడంతో, చేసిన అప్పులు తీరక, బ్యాంకు లోన్లు కట్టకపోవడంతో, బ్యాంకు వారు తమ రైస్ మిల్లు అప్పులు చెల్లించాలని నోటీసులు జారీ చేయగా, స్వప్న మనస్థాపానికి చెంది. శుక్రవారం ఉదయం స్నానానికని, వెళ్లి బాత్రూం లో చున్నీతో ఉరివేసుకొని మృతిచెందగా గమనించిన కుటుంబ సభ్యులు స్వప్నను కాపాడే ప్రయత్నం చేయగా అప్పటికే మృతి చెందిందని, తన భార్య స్వప్న ప్రభుత్వము బ్యాంకు అధికారుల వేధింపులతో మనస్థాపానికి



గురై అప్పుల బాధతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని మృతురాలి భర్త తణుకు సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తూ, మృతదేహాన్ని హుజురాబాద్ ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు ఏఎస్ఐ బండ సంపత్ రెడ్డి తెలిపారు.

# గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందాలి

### -- అర్హులకు సంక్షేమ పథకాలు చేరేలా అధికారులు కృషి చేయాలి

### వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

కారేపల్లి,మార్చి 06(విజన్ ఆంధ్ర) : అర్హులైన ప్రతి లబ్దిదారుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా అధికారులు కృషి చేయాలనీ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని అప్పాయి గూడెం రైతు వేదికలో శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంపై సన్నాహక సమావేశం ఎంపీడీవో శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుడి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన,గతంలో చేసిన పనులపై సమీక్షలు జరుపుతూ, గ్రామపంచాయతీలను ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలని ఆలోచనతో ప్రభుత్వం తొంబై తొమ్మిది రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలను రూపొందించింది అన్నారు. ఈ ప్రణాళికలో భాగంగా జరిగిన,జరగాల్సిన పనులపై అధికారులు సమీక్షించుకొని త్వరితగతిన



పనులు పూర్తి చేయాలని అన్నారు. ప్రధాన సమస్యలను గుర్తించి వాటిని తక్షణమే నివృత్తి చేయాలని సూచించారు. ఎండాకాలం నీటి ఎద్దడి ప్రాంతాలను గుర్తించి,సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ ప్రణాళికలో గ్రామాల అభివృద్ధి అజెండాగా అధికారులు పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పలువురు సర్పంచులు తమ సమస్యలను సమావేశంలో వెల్లడించి వాటికి పరిష్కార మార్గాలను వైరా ఎమ్మెల్యే సాయంతో పరిష్కరించుకోగలిగారు. ఇప్పటికే లబ్ధిదారులకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఇండ్లు నిర్మించని వారి వివరాలను మరల పంపించాలని అధికారులకు ఆదేశించారు. మొదటి విడత బిల్లు పడి పెండింగ్లో ఉన్న బకాయిలను సైతం విడుదల చేయాలని మంత్రులు కలెక్టర్లకు ఆదేశాలు చేశారని అన్నారు. ఏప్రిల్ నెలలో మరో విడత ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం లబ్దిదారులకు అందజేసే ఆలోచనలో ఉందని,ప్రతి ఒక్క అర్హుడికి న్యాయం చేకూరుతుందని అన్నారు. శానిటేషన్,రోజువారి ప్రణాళికలో పూర్తి వివరాలు,పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ,తాగునీరు,వాటర్ ట్యాంక్ క్లీనింగ్,వాటర్ లీకేజ్, ట్యాక్సీ కలెక్షన్ లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డిపిఓ రాంబాబు అన్నారు. ఈ కార్యక్రమంలోసొసైటీ చైర్మన్ శ్రీనివాసరావు, ఎమ్మార్వో రమేష్,ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్,ఎంఈఓ జయరాజు,పిఆర్ఏఈ రాజేష్,డిపిఓ రాంబాబు,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్రావు,పిహెచ్సి వైద్యులు డాక్టర్ సురేష్,అగ్రికల్చరల్ ఏఈ అశోక్, హౌసింగ్ ఏఈ లు నాగేందర్,స్వప్న,కారేపల్లి సర్పంచ్ మేదరి టోనీ,పోలంపల్లి సర్పంచ్ హేమలత,అప్పాయి గూడెం సర్పంచ్ ప్రవీణ్,వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు,ఉప సర్పంచ్లు,పంచాయతీ కార్యదర్శులు,ఎస్సై బైరు గోపి,ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విస్తరణలో భూములు, ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితుల సమస్యలపై విచారణ

## పూడూర్ గ్రామపంచాయతీలో పర్యటించిన జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్

కొడిమ్యాల (విజన్ ఆంధ్ర ) వార్త: కొడిమ్యాల మండలంలోని పూడూర్ గ్రామపంచాయతీలో ఎన్‌హెచ్--563 నేషనల్ హైవే విస్తరణలో భూములు, ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితుల సమస్యలను తెలుసుకునేందుకు జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ ఈరోజు పర్యటించారు. ఈ సందర్భంగా బాధితులతో మాట్లాడి వారి సమస్యలు, పరిహారం అంశాలపై వివరాలు సేకరించారు. భూములు కోల్పోతున్న వారికి ప్రభుత్వం తరపున న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మండల ఎమ్మార్వో కిరణ్, గ్రామ సర్పంచ్ కదారి మల్లేశం, ఉపసర్పంచ్ ఎడమలపల్లి సంతోష్ కుమార్, జీపీఓ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ బాధితులకు ఎప్పుడు నష్టపరిహారం ఇస్తారు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 6 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో మొంథ తుఫాను ప్రభావం వల్ల రైతులు చేతికి వచ్చిన వ్యవసాయ పంటలను వరి నేలకొరిగి,మొక్కజొన్న ,పత్తి పంటలు వర్షాలకు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన పరిస్థితిలో నాలుగు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం కావడం జరిగిందని బహుజన సమాజ్ పార్టీనియోజకవర్గ ఇంచార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆరోపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొంథ తుఫాన్ బాధితుల రైతుల పంట వివరాలు వ్యవసాయ శాఖ తమ విచారణలో భాగంగా నివేదిక పంపడం జరిగిందని,ఇట్టి విషయంలో కేంద్రములో ఉన్న మోడీప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ఎకరానికి పదివేల రూపాయలు ఇస్తామని చెప్పి, ఇప్పుడు దాని ఊసే ఎత్తడం లేదన్నారు. రైతుబంధు కూడా మార్చి నెల వచ్చిన ఇంకా అందలేదని,హుస్నాబాద్ నియోజకవర్గంలో దాదాపు 4000 మంది రైతులు నష్టపోయినట్టు వ్యవసాయ శాఖ అంచనా వేయడం జరిగిందన్నారు.రైతులను ఆదుకోకపోతే బీఎస్పీ పార్టీ పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, నాయకులు విక్రం, తదితరులు పాల్గొన్నారు.

# రాయితీపై జిప్సం సరఫరా

## అగ్రికల్చర్ ఆఫీసర్ జనార్ధన్

అలంపూర్ మార్చి 06 (విజన్ ఆంధ్ర) 90 శాతం రాయితీపై జిప్సం సరఫరా కారు చూడు నేల కలిగిన పొలాల పునర్వ్యవస్థీకరణ కొరకు రైతులకు సరఫరా చేస్తున్నట్లు అగ్రికల్చర్ ఆఫీసర్ జనార్ధన్ తెలిపారు. అలాగే వేరుశనగ, మొక్కజొన్న వేసే రైతులకు మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుంది. 50 కేజీల జిప్సం బ్యాగ్ పూర్తి ధర =రు.283. 00 రైతు చెల్లించాల్సిన ధర 50 కేజీల బ్యాగుకు =రు.28.30 పైసలు మాత్రమేనని తెలిపారు. ఒక రైతుకి గరిష్టంగా 10 జిప్సం బ్యాగులు మాత్రమే అందించబడతాయి. ఆసక్తి కలిగిన రైతులు దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు తో పాటుగా పట్టాదారు పాస్బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ ను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి మార్చి 10వ తేదీ లోగా ఇవ్వాలని తెలిపారు. ఐజ మండలానికి 200 టన్నుల ( 4000 బస్తాలు ఒక్కొక్కటి 50 కేజీల చొప్పున ) జిప్సం కేటాయింపు జరిగింది. మొత్తం రైతుల సంఖ్య 400 మంది రైతులు. ఇందులో జనరల్ కేటగిరీ కింద 300 మంది రైతులు, ఎస్సీ కేటగిరీ కింద 64 మంది రైతులు, ఎస్టీ కేటగిరీ కింద 36 మంది రైతులకు సబ్సిడీ కింద జిప్సం అందజేయడం జరుగుతుందని తెలిపారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

## జిల్లా వ్యాప్తంగా పరిశుభ్రత కార్యక్రమాలు



గద్వాల మార్చి 06 (విజన్ ఆంధ్ర) ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశుభ్రత కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ పలు గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. 99 రోజులపాటు షెడ్యూల్ ప్రకారం నిర్దేశించిన 10 ముఖ్య అంశాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు కూడా ఉండడంతో ప్రతి ప్రభుత్వ కార్యాలయంను సంబంధిత అధికారులు శుభ్రం చేశారు. ఈనెల 15 వరకు పరిశుభ్రత కార్యక్రమాలతో పాటు పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. మార్చి నెల ముగిసేలోగా ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్నుల వసూలు పై కూడా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో, మునిసిపాలిటీలలో మొదటి రోజు నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, మున్సిపల్ చైర్ పర్సన్ లు, ఆయా మండలాల అధికారులు, ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రత్తి పంట సాగు యాజమాన్యంపై శిక్షణా కార్యక్రమం

నర్సాపూర్ 6 మార్చ్ (విజన్ఆంధ్ర) నియోజకవర్గంలోని హత్నూర మండల కేంద్రములో రైతువేదిక వద్ద తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సంగారెడ్డి వారి ఆధ్వర్యంలో అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి పంటపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సహాయ వ్యవసాయ సంచాలకులు రమాదేవి హాజరు అయ్యారు,కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రైతులతో మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతి వల్ల చాలావరకు మొక్కల ఎత్తు తగ్గించి పూత మరియు కాత బాగా వచ్చి ప్రతి మొక్కకు కాయల సంఖ్య పెంచవచ్చు అని అన్నారు. అలాగే యాంత్రీకరణకు అనుకూలం, సుమారు ఎకరాకు 5000 రూ.వరకు తగ్గించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ మాట్లాడుతూ అధిక సాంద్ర పద్ధతిలో వేసిన ప్రత్తి పంట గురించి రైతులతో మాట్లాడుతూ సాధారణ ప్రత్తి సాగు కంటే ఈ అధిక సాంద్రత ప్రత్తి సాగు పద్ధతిలో సాగు చేస్తే మేలైన దిగుబడి మరియు గులాబి రంగు కాయ తొల్చు పురుగు బారి నుండి తప్పించుకొని నికర ఆదాయంను పొందవచ్చు అని తెలిపారు. ఈ పద్ధతిలో సాగుచేసిన రైతులు పూత కాత బాగా వచ్చిందని తన సాగు అనుభవాలు మిగతా రైతులతో పంచుకున్నారు. కార్యక్రమంలో ఉద్యానవనశాఖ అధికార సమత మాట్లాడుతూ ఉద్యానవన పంటలలో పాటించాల్సిన సమగ్ర ఎరువుల యాజమాన్యం మరియు పురుగుల ఉధృతి గమనించుట కొరకు ఎకరాకు 4-6 లింగాకర్షక బట్టలు అమర్చు కోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల నుండి వచ్చిన డా.ఎస్.హరి మరియు జహీరాబాద్ కృషి విజ్ఞాన కేంద్రం నుండి వచ్చిన శాస్త్రవేత్తలు డా.ఎస్ స్నేహలత మరియు డా.రమేష్ ప్రతి పంట సాగు యాజమాన్యం రైతులకు క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసులు, వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్, ,తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సంగారెడ్డి యంగ్ ప్రొఫెషనల్-1 గా.శ్రీకాంత్ మరియు కే.ఆకాష్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్య శిబిరం



అలంపూర్ మార్చి 06 (విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సేవట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రోగ్రాంలో భాగంగా ఐజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శుక్రవారం డాక్టర్ల చేత ఆరోగ్య శిబిరం నిర్వహించబడింది. ఈ ఆరోగ్య శిబిరం నందు జనరల్ మెడిసిన్, చిన్నపిల్లల, కంటి, పంటి, ఆర్థోపెడిక్ డాక్టర్లు మొదలైన ఐదు రకాల స్పెషలిస్ట్ డాక్టర్ల చేత ఈ వైద్య శిబిరం నిర్వహించబడింది. దాదాపు 350పైగా పేషెంట్లు చికిత్స తీసుకోవడం జరిగిందని, వారికి మందులు పంపిణీ చేయడం జరిగిందని ఆరోగ్య సిబ్బంది తెలిపారు. వచ్చిన పేషంట్లలో కొంతమందిని గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగిందని, ఈ వైద్య శిబిరం మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ రామలింగారెడ్డి, డాక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ సూపర్వైజర్స్, ఏఎన్ఎమ్స్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి..

## సర్పంచ్ రాజేంద్రప్రసాద్...



విజన్ ఆంధ్ర: శంకరపట్నం: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని గ్రామ సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో సమావేశం నిర్వహించి ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీని నియమించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గ్రామ సర్పంచ్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని, మహిళల చిన్నారుల ఆరోగ్యం కోసం పౌష్టికాహారాన్ని అందించడం అభినందనీయమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక ఎదగాలని సూచించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 11 మంది సభ్యులతో ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ నియమించడం జరిగిందని, ఈ కమిటీ అంగన్వాడి సేవలపై ప్రతి నెల సమావేశం నిర్వహించడం జరుగుతుందని, కమిటీ ఆధ్వర్యంలో మహిళల రక్షణ ,చిన్నారుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, చిన్నారులకు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించినట్లుపేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ అరుణ, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, మహిళలు, చంటి పిల్లల తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## టీబీ ఎక్స్-రే శిబిరంను ప్రారంభించిన సర్పంచ్ చిట్టెమ్మ సురేందర్ గౌడ్

పెంట్లవెల్లి మార్చి 6 : (విజన్ ఆంధ్ర) నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజు పాత ఉర్దూ మీడియం పాఠశాల భవనంలో ఉచిత టీబీ ఎక్స్-రే శిబిరంను పెంట్లవెల్లి సర్పంచ్ చిట్టెమ్మ సురేందర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చిట్టెమ్మ సురేందర్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామస్తుల ఆరోగ్యం కోసమే ఈ టీబీ శిబిరాన్ని ఏర్పాటు చేశామని, గ్రామంలో ఎవరైనా ప్రజలు దగ్గు,జ్వరం, ఆయాసం వంటి లక్షణాలతో బాధపడుతూ ఉంటే ఉచిత శిబిరాన్ని ఉపయోగించుకోవాలని ఆమె గ్రామ ప్రజలను కోరారు. అలాగే వైద్యం చూయించుకున్న ప్రజలకు ఉచిత మందులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు గోవు రాజు,ఖలీల్,శేషు నాయుడు, బిజెపి నాయకులు భరత్ చంద్ర, డాక్టర్ దీప్తి, డాక్టర్ శ్రీశైలం సూపర్వైజర్స్ వెంకటమ్మ,నర్సమ్మ, ఏఎన్ఎం మంజుల వైద్య సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిర్మల్ రెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం 06 మార్చి 2026 (విజన్ ఆంధ్ర) : పేదల సంక్షేమం, నిరుపేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అవుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుమల్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మార్కుక్ మండలం దామరకుంట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిర్మల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో సుమారు 3వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళా సాధికారత లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించగా మహిళా మహిళల చేతుల్లోనే కుటుంబ ఆర్థిక స్థితిలో బాగుంటాయనే లక్ష్యంతో ప్రభుత్వ పథకాలను మహిళల పేరిటనే కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే కొత్త రేషన్ కార్డుల మంజూరుతో పాటు పాత కార్డులలో సభ్యులను చేర్చి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా పంట రుణమాఫీ, రైతు భరోసా, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళలకు వడ్డీలేని రుణాలు ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్సింలు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు సీనియర్ నాయకులు, గ్రామ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మంగపూర్‌లో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

### -కసాల గ్రామంలో ఎరువుల దుకాణం ఆకస్మిక తనిఖీ



నర్సాపూర్ 6 మార్చి (విజన్ఆంధ్ర) నియోజకవర్గంలోని హత్నూర మండల్ మంగపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ శుక్రవారం నాడు ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా వేగంగా పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో పూరి ఇళ్లలో నివసిస్తున్న అర్హులైన కుటుంబాలను గుర్తించి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని అధికారులను ఆదేశించారు.ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరులు ఇవ్వాలని తెలిపారు. అలాగే స్లాబ్ పనులు పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లకు త్వరితగతిన గృహప్రవేశాలు నిర్వహించి లబ్ధిదారులు తమ స్వంత ఇళ్లలో నివసించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సంక్షేమ మహోత్సవాల సందర్భంగా గృహప్రవేశ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.
వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మండల పరిషత్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో నీటి వనరులను పరిశీలించి అవసరమైన చోట్ల బోర్లు మరమ్మతులు చేయడం, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా కల్పించడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తుగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు.అనంతరం హత్నూర మండలం కసాల గ్రామంలోని డీసీఎంఎస్ ఎఫ్ఎస్‌సీ ఫర్టిలైజర్స్ దుకాణాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు అందుబాటులో ఉన్న విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల నిల్వలను పరిశీలించారు. విక్రయాలకు సంబంధించిన రికార్డులు, బిల్లుబుక్స్, స్టాక్ బోర్డు వివరాలను తనిఖీ చేసి అధికారులను పలు విషయాలపై ప్రశ్నించారు.రైతులకు అవసరమైన ఎరువులు,విత్తనాలు సరిపడా నిల్వలో ఉంచాలని,ధరల వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలని దుకాణ నిర్వాహకులకు సూచించారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు అందేలా వ్యవసాయ శాఖ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం,పరిశుభ్రతలో భాగస్వామ్యం కావాలి

### -పజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
### -మున్సిపల్ చైర్ పర్సన్, ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు



కోదాడ, మార్చి 06 (విజన్ ఆంధ్ర): కోదాడ పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాజీవ్ చౌక్ వద్ద కమిషనర్ రమాదేవి, డిఎస్పి శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లతో కలిసి ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి ప్రతిజ్ఞ చేశారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ మార్చి 6 నుండి 15 వరకు పట్టణంలోని అన్ని వార్డులలో ప్రత్యేక పారిశుధ్య పనులు, ఫాగింగ్, మరియు ఫైల్ క్లియరెన్స్ వంటి పనులను చేపట్టనున్నట్లు తెలిపారు.పట్టణంలోని ప్రధాన రహదారుల శుభ్రత కోసం మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో స్వీపింగ్ యంత్రాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు.పట్టణ పారిశుధ్యం, పచ్చదనం పెంపొందించుటలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని చైర్ పర్సన్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అన్ని పార్టీల నాయకులు మున్సిపల్ అధికారులు, మెప్మా రిసోర్స్ పర్సన్లు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లేసిన ప్రజలకు మొండి చెయ్యి

### మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్.

కురవి ,మార్చి 6,మేజర్ న్యూస్ (విజన్ ఆంధ్ర ): ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ప్రజలకు మొండి చెయ్యి చూపారని, పెండింగ్ బిల్లులకై కాంట్రాక్టర్లు ఇచ్చే పెర్సంటేజీల పై ఉన్న శ్రద్ధ ప్రజాసంక్షేమం పై లేదని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం కురవి మండలం అయ్యగారిపల్లి గ్రామం లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సి ఎం రేవంత్ రెడ్డి అడ్డగోలు 13 వాగ్దానాలు, ఆరు అబద్దపు హామీలతో హామీలతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గద్దెనెక్కారని మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల ముందు మూడు పంటలకు రైతు భరోసా ఇస్తామన్న రేవంత్ రెడ్డి రైతుభరోసా పై ఊసేత్తకుండా అమాసకు పున్నానికి అంటూ వాయిదాలు వేస్తుండదం వెనుక ఆంతర్యం ఏమిటోపాలుపొకున్నదని, అసలు ఇస్తారో ఇవ్వరో తేల్చిచెప్పాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత రైతు భరోసా వేస్తామని అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలని అయన అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో కెసిఆర్ పాలన లో పదేళ్లలో రెప్ప పాటు కరెంట్ కూడా పోలేదని రైతులకు నాణ్యమైన కరెంట్



అందించామని అయన అన్నారు. కాంగ్రెస్ పాలనలో కాలుతున్న మోటార్ల తో రైతులకు కరెంట్ కష్టాలు తప్పడం లేదని అయన అన్నారు. ప్రజాపాలన అంటూనే ఇచ్చిన గ్యారంటీకార్డును అమలు చేయకుండా ఓట్లేసిన ప్రజలకు పంగానామాలు పెడుతున్నారని ఆయన దుయ్యాబట్టారు. మింగ మెతుకు లేకున్న,మీసాలకు సంపెంగ నూనె అన్న చందం గా రైతులకు రైతుభరోసా దిక్కులేదు కానీ మూసీ సుందరీకరణ ,ఫ్యూచర్ సిటీ అంటూ సి ఎం రేవంత్ రెడ్డి వేలకోట్ల ప్రజా ధనాన్ని బుగ్గిపాలు చేస్తున్నారని ఆయన అన్నారు. వంద రోజుల్లో హామీలను అమలు చేస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొమ్మిది వందల రోజులు గడుస్తున్నా సోయి లేదని అన్నారు. ఇప్పటికైనా ముఖ్య మంత్రికి చిత్తశుద్ధి ఉంటే రైతు రుణమాఫీ, రైతు భరోసా వెంటనే అమలు చెయ్యాలని ఆయన అన్నారు. సంక్షేమ పథకాల అమలుపై దృష్టి సారించి బడ్జెట్ ను కేటాయించాలని, ఆయన డిమాండ్ చేసారు. ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు ప్రజల సంక్షేమన్ని గాలికి వదిలి కాలయాపన చేస్తున్నారని అన్నారు.ప్రజలుతమ సమస్యలను ఎవరికిమొరపెట్టుకోవాలనో తెలియనిపరిస్థితినెలకొందనిఅన్నారు. వేసవి కాలం సమీపిస్తున్న మిషన్ భగీరథ పై సమీక్ష నిర్వహించడం లేదని, ప్రజలకు గుక్కెడు నీళ్లిచ్చే నాథుడే లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రజా సంక్షేమం పై దృష్టి సారించక పోతే రాబోవు కాలంలో కాంగ్రెస్ నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. కార్యక్రమం లో ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట లాలయ్య ,బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్,
బాదావత్ రాజు నాయక్,మండల ప్రధాన కార్యదర్శి నూతక్కి సాంబశివరావు, కొణతం విజయ్, బోడ శ్రీను, బండి యతిరాజు,గుగులోతు నెహ్రూ నాయక్, బానోతు రమేష్,నామా సైదులు,కుసంగెం భరత్,ఇరుగు వెంకన్న,దడిగలి రవి తదితరులు పాల్గొన్నారు.

## బాల్కొండలో జబర్దస్త్ కమెడియన్స్ సందడి




బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి.) మార్చ్ 6:-నిజామాబాద్ జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గంలో శనివారం రోజున జబర్దస్త్ కమెడియన్స్ సందడి కానుంది. బాల్కొండ లోని పేరుందిన శాంభవి ఉన్నత పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా శనివారం రోజు కన్నుల విందుగా కార్యక్రమాలు జరుగుతున్నాయని ఇందులో జబర్దస్త్ కమెడియన్స్ బుల్లెట్ బాష్కర నౌతి నరేష్ లిఖిత పాల్గొంటున్నారని శాంభవి పాఠశాలల విద్యాసంస్థ చైర్మన్ మధుసూదన్ రాజు ప్రిన్సిపాల్ రవీన్ ప్రసాద్ తెలియజేస్తూ ప్రజలందరూ అధిక సంఖ్యలో వార్షికోత్సవంలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు

## మహా ధర్నా కు తపస్ సంపూర్ణ మద్దతు



పాపన్నపేట, మార్చ్ 6 విజన్ ఆంధ్ర; డీఎస్సీ--2003 లో నియమితులైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం మార్చి 7 తలపెట్టిన ధర్నాకు తపస్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు తపస్ నాయకులు మంగ నర్సింలు,మండల అధ్యక్షులు దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, జిల్లా కార్యదర్శి తులసిరాం, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, డీఎస్సీ--2003 ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు ప్రభుత్వ విధానాల కారణంగా దీర్ఘకాలం పాటు నియామకాలకు దూరమై అనంతరం విధుల్లో చేరినప్పటికీ, వారికి పాత పెన్షన్ విధానం వర్తించకుండా చేయడం అన్యాయమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో నెం. 57 ప్రకారం మరియు ఈ అంశంపై గౌరవ హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఀూజ--2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. న్యాయమైన హక్కు సాధన కోసం ఇందిరాపార్క్ వద్ద నిర్వహిస్తున్న మహా ధర్నాలో ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు....

## పారిశుద్ధ్య కార్మికులను సన్మాంచిన కౌన్సిలర్ అసాది మధుకర్

బెల్లంపల్లి మార్చి 03 విజన్ ఆంధ్ర : రంగోలి పండుగ సందర్భంగా 14వ వార్డు కౌన్సిలర్ అసాది మధుకర్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సన్మానం చేసి వారికీ రంగోలి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడుతూ, పారిశుధ్య కార్మికులు సమాజం వారు చేస్తున్న కృషిని ఎప్పటికీ మరవదని పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్మికులు నేటి సమాజానికి వెన్నెముకలుగా నిలుస్తూ, ప్రతి రోజు ప్రజల ఆరోగ్య రక్షణ కోసం కష్టపడుతున్నారని, వారికి తగిన గౌరవం, ఆదరణ అందించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.వారి వెంట నాయకులు బస్తీ వాసులు ఉన్నారు..



# పట్టణ అభివృద్ధికి కృషి చేద్దాం...

### మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి...



బోధన్, మార్చి06 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణ అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేద్దామని మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యచరణ కార్యక్రమాన్ని పట్టణంలోని 35వార్డులో శుక్రవారం ప్రారంభించారు. పట్టణ అభివృద్ధికి కృషిచేద్దామని మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్, సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక ను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహకారంతో మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పారిశుద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, మేనేజర్ రమేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ గణేష్, కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి, దాము, ముషీర్ బాబా, ఐకేపీ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# 32 ఏళ్లుగా ఎల్లమ్మ నాటకంలో పెళ్లి తంతు..!

- నిజమైన వివాహంలా నిర్వహించే వింత ఆచారం
- నిజమైన పెళ్లిలా అన్ని తంతులు నిర్వహణ
- భక్తులను ఆశ్చర్యపరుస్తున్న కుప్పానగర్ గ్రామ ఆచారం



జహీరాబాద్ మార్చ్ 06 (విజన్ఆంధ్ర) : ఝరాసంగం మండల్ పరిధిలోని కుప్పానగర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు కొనసాగుతున్నాయి. సాధారణంగా పెళ్లి అంటే స్త్రీ, పురుషులకు జీవితంలో ఒక్కసారి మాత్రమే జరుగుతుంది. కానీ కుప్పానగర్ గ్రామంలో మాత్రం ఒక వింత ఆచారం కొనసాగుతోంది. 1994 నుంచి గత 32 సంవత్సరాలుగా ఎల్లమ్మ నాటకం అనే వీధి నాటకాన్ని ప్రతి సంవత్సరం గ్రామంలో ప్రదర్శిస్తున్నారు. గ్రామ దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా ఈ నాటకాన్ని నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. నాటకం ప్రదర్శించే సమయంలో ఎల్లమ్మ -- జమదగ్ని పాత్రలను పోషించే ఇద్దరు వ్యక్తులకు శాస్త్రోక్తంగా పెళ్లి జరిపించడం ఈ నాటకంలోని ప్రత్యేకతగా నిలుస్తోంది. గ్రామానికి చెందిన గొల్ల యాదయ్య, బసయ్య స్వామి ఈ పాత్రలను పోషిస్తూ పెళ్లి కార్యక్రమాన్ని నిజమైన వివాహంలా అన్ని తంతులతో నిర్వహిస్తారు. పెళ్లిలో జరిగే జిలకర బెల్లం, బంగారు తాళి కట్టడం, కాళ్ల మెట్టెలు పెట్టడం, అక్షింతలు, తలంబ్రాలు, అప్పగింతలు, బాజాలు వంటి ప్రతి తంతును సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ నాటకాన్ని ముందుకు తీసుకెళ్తారు. ఈ వింత ఆచారాన్ని చూసేందుకు వచ్చిన భక్తులు ఆశ్చర్యపోతుంటారు. నాటకం ముగిసిన అనంతరం పెళ్లిలో ఉపయోగించిన తాళి, మెట్టెలు వంటి వస్తువులను ఆలయ అభివృద్ధికి వినియోగిస్తారు. నాటకంలో ఎల్లమ్మ పాత్ర పోషించిన వ్యక్తి వారం రోజుల పాటు తాళి, కాళ్ల మెట్టెలను అలాగే ధరించి ఉండటం మరో విశేషం. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ ఎల్లమ్మ నాటకానికి గ్రామస్థులతో పాటు భక్తుల్లోనూ ఆసక్తి ఏమాత్రం తగ్గలేదు. ప్రతి సంవత్సరం ఈ నాటకాన్ని వీక్షించేందుకు పరిసర గ్రామాల నుంచి భక్తులు రాత్రి వేళల్లో భారీగా తరలి వస్తున్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో చెలరేగిన మంటలు

- పెయింట్ మిక్సర్ యంత్రాలు, కొత్త స్టాక్ దగ్ధం
- రూ.15 లక్షల వరకు ఆస్తి నష్టం



జహీరాబాద్ మార్చ్ 06 (విజన్ఆంధ్ర) : సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి మండల కేంద్రంలో గురువారం రాత్రి షార్ట్ సర్క్యూట్ కారణంగా హార్డ్వేర్ షాపులో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో షాప్ యజమాని గోకుల్ సిద్దు షాపుకు తాళం వేసి సమీపంలో క్రికెట్ మ్యాచ్ చూస్తుండగా ఒక్కసారిగా షాపులో మంటలు చెలరేగాయి. మంటలను గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక చర్యలు చేపట్టినా అప్పటికే షాపులోని సామాగ్రి ఎక్కువ భాగం కాలిపోయింది. ఈ ప్రమాదంలో పెయింట్ మిక్సర్ యంత్రాలు, రెండు రోజుల క్రితం తెప్పించిన కొత్త హార్డ్వేర్ స్టాక్ పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ఘటనలో సుమారు రూ. 15 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు. ఈ విషయంపై సమాచారం అందుకున్న స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. బాధిత వ్యాపారిని ప్రభుత్వం ఆదుకుని ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రత్యేక ఆరోగ్య నిపుణులచే ఆరోగ్య శిబిరం

### క్యాంపు లో నమోదు సంఖ్య 153- ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 22 మందికి రెఫర్



అందోల్ మార్చి 6 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) మెదక్ జిల్లా అల్లాదుర్గం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రత్యేక ఆరోగ్య నిపుణులచే నిర్వహించిన ఆరోగ్య శిబిరం లో నమోదు సంఖ్య 153 మందిని చూడడం జరిగింది.ఇందులో భాగంగా పలు రకాల సమస్యలతో బాధపడుతున్న 22 మందిని రెఫెర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ అనిల , ప్రోగ్రాం ఆఫీవర్ డాక్టర్ నవ్య,డాక్టర్ అశ్విని, డాక్టర్ షారఫొద్దీన్ క్యాంపు , డాక్టర్స్ షిప్ర , స్వర్ణలత, అనుష్ , రాఘవేంద్రరెడ్డి , వసుధ భారద్వాజ్, తిరుమలేష్ , మధు, షేక్ హసీనా,తదితర ఆసుపత్రి సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## కాళేశ్వరంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి చిత్రపటానికి పాలాభిషేకం



మహాదేవపూర్ మార్చి 06 (విజన్ ఆంధ్ర ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని పలు మసీదులకు రూ. 1.45 కోట్ల నిధులను రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు మంజూరు చేయడంపై కాళేశ్వరంలోని జామా మసీదులో మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలభిషేకం చేశారు. శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల అనంతరం కాళేశ్వరం గ్రామపంచాయతీ 4వ వార్డు సభ్యులు షేక్ రహీమా బేగం-తాజుద్దీన్ ఆధ్వర్యంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు.కాళేశ్వరం మసీదుకు రూ. 20 లక్షలు మంజూరు చేసిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారికి కాళేశ్వరం ముస్లిం సోదరుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ ప్రెసిడెంట్ సయ్యద్ సమద్, కాళేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ జానీ, షకీల్, నబి రయాన్,రజాక్ షేఫీక్ వాజీద్ తదితరులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్ పర్సన్ చందన రవీందర్



గజ్వేల్, 06 మార్చి 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ ఉపేందర్ రెడ్డి - రూప దంపతుల మేనకోడలు రుత్విక - సాయి కుమార్ రెడ్డిల వివాహ వేడుక గజ్వేల్‌లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు మున్సిపల్ చైర్ పర్సన్ చందన రవీందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళ్యాణ మండపానికి చేరుకున్న వారు నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్‌తో పాటు కౌన్సిలర్ స్వప్న సురేష్, స్థానిక నాయకులు అశోక్, స్వామి, ఇతర ముఖ్య నేతలు పాల్గొని వధూవరులకు దీవెనలు అందించారు.

## తెలుగుదేశం యూత్ ప్రెసిడెంట్ వంశీ పుట్టినరోజు వేడుకలు

బంగారు పాల్యం మార్చి 6 విజన ఆంధ్ర ప్రతినిధి బంగారు పల్లి మండలం తెలుగుదేశం యూత్ ప్రెసిడెంట్ వంశీ పుట్టినరోజు వేడుకలు మండలంలోని యువతలో ఉత్సాహంగా జరుపుకున్నారు మండలం నుండి తెలుగు తమ్ముళ్లు యువతలు ఈ వేడుకలలో పాల్గొని బంగారుపాళ్యం మండల కేంద్రంలో భాష్యం కాంప్లెక్స్ సమీపంలో ఈ వేడుకలను జరపడం విశేషం వంశి 40వ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టి అనంతరం ఈ పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మండపంలోని యువత ముఖ్యంగా కోరారు ఈ కార్యక్రమంలో మండలములోని మాజీ సింగల్ విండో అధ్యక్షుడు వాసుదేవ నాయుడు ప్రభు లవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు




## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై మండల స్థాయి సమీక్ష సమావేశం



విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో అమలవుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై శుక్రవారం రోజున ఎంపీడీఓ లచ్చాలు ఆధ్వర్యంలో మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు, అలాగే మండల స్థాయి అధికారులు హాజరయ్యారు.

ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల అభివృద్ధి పనులు, ప్రజాపాలనలో పారదర్శకత మరియు సేవల వేగవంతమైన అమలు వంటి అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. అలాగే గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై అధికారులు సర్పంచ్‌లు, కార్యదర్శులకు మార్గనిర్దేశం చేశారు.ప్రతి గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా గ్రామ స్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ, డాక్టర్ అపీజా, ఎంఈఓ, ఇరిగేషన్ ఏఈ, మిషన్ భగీరథ ఏఈ, హౌసింగ్ ఏఈ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులను పరామర్శించిన నామ స్రవంతి రవికిరణ్

**- వ్యాపారం తిరిగి ప్రారంభించేందుకు రూ.20 వేల సహాయం**

**- బాధిత దంపతులకు ధైర్యం చెప్పిన నాయకులు**

**- కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధుల పాల్గొనడం**



జహీరాబాద్ మార్చ్ 06 (విజన్ఆంధ్ర) : కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడంలో తాము ఎప్పుడూ ముందుంటామని జహీరాబాద్ నేత నామ స్రవంతి రవికిరణ్ మరోసారి నిరూపించుకున్నారు. అగ్నిప్రమాదానికి గురైన వ్యాపార దంపతులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. జహీరాబాద్ పట్టణంలోని సుభాష్‌గంజ్ ప్రాంతంలో శృతి, నరేందర్ దంపతులు గత కొన్ని సంవత్సరాలుగా సాయి కన్ఫెక్షనరీ పేరుతో అద్దె దుకాణంలో వ్యాపారం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే గత నెల ఫిబ్రవరి 19వ తేదీ అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ కారణంగా దుకాణంలో అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో దుకాణంలోని సరుకు మొత్తం దగ్ధమై బూడిదపాలవడంతో ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో పడింది. విషయం తెలుసుకున్న నామ స్రవంతి రవికిరణ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. కష్టపడి నిర్మించుకున్న వ్యాపారం కళ్లముందే కాలిపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. కష్టాల్లో ఉన్న సామాన్యులకు అండగా ఉండటం తమ బాధ్యత అని తెలిపారు. అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన ఆ కుటుంబానికి అండగా నిలుస్తూ వారి వ్యాపారం మళ్లీ ప్రారంభించేందుకు తమ వంతు సహకారంగా రూ. 20 వేల నగదు సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ది గ్రైన్ అండ్ సీడ్స్ మర్చంట్ సుభాష్ గంజ్ అసోసియేషన్ అధ్యక్షుడు శంకర్ పాటిల్, కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సంతోష్ గుప్తా, నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాచారం గుట్ట లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా కేసీఆర్‌కి ఆహ్వానం



గజ్వేల్ నియోజకవర్గం, 06 మార్చి 2026 (విజన్ ఆంధ్ర) : బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని శ్రీ లక్ష్మి నృసింహ స్వామి దేవస్థానం (నాచారం గుట్ట) ప్రతినిధులు శుక్రవారం నాడు ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో కలిశారు. గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ప్రతినిధులు కేసీఆర్ ని కలిసి, ఆలయ బ్రహ్మోత్సవాలకు హాజరు కావాల్సిందిగా కోరారు. నాచారం గుట్ట క్షేత్రంలో ఈ నెల 8వ తేదీ నుండి 19వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేయాలని కోరుతూ ఆలయ చైర్మన్ రవీందర్, కార్యనిర్వహణాధికారి (ఈఓ) రంగాచారి, అర్చక బృందం కేసీఆర్ కి అధికారికంగా ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు కేసీఆర్ కి స్వామి వారి ప్రసాదాన్ని అందజేసి, వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక ఆశీర్వచనాలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులతో పాటు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిసిన ఆల్విన్ కాలనీ వాసులు

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) మార్చ్ 06: ఆల్విన్ కాలనీ సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ కు చెందిన పలువురు నేతలు, కాలనీ వాసులు శుక్రవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే , బీఆర్ ఎస్ పార్టీ శేరిలింగంపల్లి ఇంచార్జి మాధవరం కృష్ణారావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. అనంతరం నేతలు ప్రదీప్ రెడ్డి , కృష్ణ గౌడ్ లు కాలనీలోని పలు సమస్యలను ఎమ్మెల్యే కృష్ణారావును వివరిస్తూ పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి



అభినందించారు . కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సత్యనారాయణ , మాధవరం రంగారావు సీనియర్ నేతలు సంపత్ రెడ్డి, మనోహర్, వెంకట స్వామి రెడ్డి లతో పాటుగా స్థానిక నేతలు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లాలో సమృద్ధిగా యూరియా

**– రైతులు అవసరాన్ని మించి యూరియా కొనుగోలు చేయవద్దు**

**- జిల్లా వ్యవసాయ అధికారి బాపూరావు**

మల్హర్ రావు, మార్చి 06, విజన్ ఆంధ్ర జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో రైతులకు అవసరమైన యూరియా అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ప్రభుత్వ గుర్తింపు పొందిన విక్రయ కేంద్రాలలో సమృద్ధిగా ఉందని జిల్లా వ్యవసాయ అధికారి బాపూరావు తెలిపారు. మండల కేంద్రమైన తాడిచర్ల లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులకు ప్రస్తుత అవసరాలకు తగు విధముగా యూరియా సరఫరా జరుగుతుందని, యూరియా సరఫరా లో ఎలాంటి అంతరాయం లేదని రైతులు తమ అవసర నిమిత్తం మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. యూరియా దొరకదు అనే అపోహలో ముందస్తు పంటల కోసం యూరియాను కొనుగోలు చేయవద్దని తద్వారా ప్రస్తుత అవసరాలకు కొరత ఏర్పడే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. జిల్లాలో యూరియా పూర్తిగా ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా యూరియా బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరుగుతున్నాయని భవిష్యత్తులో రైతులకు అవసరమైన యూరియా యాప్ ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని కావున రైతులు ఇట్టి విషయాన్ని గమనించి ముందస్తు అవసరాల కోసం యూరియా కొనుగోలు చేయవద్దు అని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో యాసంగి వరి పంట దాదాపు చివరి దశకు వచ్చిందని కావున యూరియా కొరత ఏర్పడే అవకాశం ఎట్టి పరిస్థితుల్లో లేదని ఆయన వివరించారు. గత సంవత్సర యూరియా అమ్మకాలతో పోలిస్తే ప్రస్తుత సంవత్సరం యూరియా అమ్మకాలు గణనీయంగా పెరిగాయని అయినాప్పటికీ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియా సరఫరా చేయడం జరుగుతుందని డీఏవో తెలిపారు.



## వేములవాడలో యువకుడి ఆకస్మిక మృతి... కుటుంబానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి సానుభూతి

వేములవాడ టౌన్ మార్చి 06 (విజన్ ఆంధ్ర) : వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న శాత్రాజుపల్లెకు చెందిన ఎలవేని ప్రశాంత్ (32) ఆకస్మికంగా మరణించడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఆయన మృతదేహానికి పలువురు నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం, రేగుల రాజేశం, నల్ల సతీష్ రెడ్డి, వనపర్తి సురేష్, స్తంబంపల్లి అంజయ్య తదితరులు ప్రశాంత్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ దుర్ఘటన పట్ల తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబానికి ధైర్యం చెప్పి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## శివాజీ సేన ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్యాడ్లు పన్నుల పంపిణీ

మల్హర్, మార్చి 06 విజన్ ఆంధ్ర : మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో మరియు పెద్దతుండ్ల లోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు చత్రపతి శివాజీ సేన ఆధ్వర్యంలో గురువారం పరీక్ష ప్యాడ్లు పెన్నులను పంపిణీ చేశారు. అదేవిధంగా కస్తూర్బా బాలికల పాఠశాలలో మరియు పెద్దతుండ్లలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉన్నటువంటి మౌలిక సదుపాయాల గురించి వారి యొక్క విద్యా విధానం గురించి విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. రాయబోతున్నటువంటి పదవ తరగతి పరీక్షల్లో ఈ మండలంలోని అత్యధిక మార్కులు సాదిస్తారో వారికి ప్రత్యేకమైన బహుమతిని అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడానికి సహకరించినటువంటి కస్తూర్బా బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి మరియు ఉపాధ్యాయురాలకు చత్రపతి శివాజీ సేన తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ సేన మండల కన్వీనర్ అజ్మీర నరేష్, చత్రపతి శివాజీ అభిమాని బండ శ్రీకాంత్ పటేల్, బండారీ శ్యామ్, ఊరుగొండ సాగర్, బండ సాయి కుమార్. పాల్గొనడం జరిగింది.

## మహిళల ఉపాధిని దెబ్బతీసే వి.బి.జి.రామ్ జీ పథకాన్ని వ్యతిరేకించాలి... పిఓడబ్ల్యూ పిలుపు

బోధన్, మార్చి06 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లో ప్రగతిశీల మహిళా సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా పోరాట దినాన్ని పట్టణ అధ్యక్షురాలు బి.నాగమణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి.గోదావరి మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికవర్గం, ప్రజల, మహిళల సమస్యలు మరింత పెరిగాయని విమర్శించారు. గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల నేపథ్యమే మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం పేరు మార్చడంపై తీవ్రంగా దుయ్యబట్టారు. ఉపాధి కూలీలుగా పనిచేస్తున్న వారిలో 60 శాతం మంది మహిళలు ఉన్నారని ఈ చట్టం ద్వారా పని కల్పించమని డిమాండ్ చేసే హక్కు ప్రజలకు వచ్చిందని, అంతే కాకుండా ఇందులో పని చేసే మహిళా కూలీలకు సమాన పనికి సమాన వేతన చట్టం అమలవుతుందని, ఉపాధి కోసం ఇతర చోట్లకు పోకుండా స్థానికంగా పనిచేసే అవకాశం ఉందని, పని కల్పించకపోతే భృతి కల్పించమనే హక్కు ఉందని తెలిపారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా పోరాట



దినం మార్చి 8 కి కొంత ప్రాధాన్యత ఉందన్నారు. నాడు న్యూయార్క్ నగరంలో పరిశ్రమల్లో పనిచేసే మహిళా కార్మికులు పనిగంటల తగ్గింపు శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా వేతనాల పెంపుదల, హక్కుల సాధన కోసం మహిళలు పోరాడి రక్తతర్పణ చేసిన రోజని నేపథ్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా నాయకురాలు బిపాషా బేగం, సిపిఐఎంఎల్ మాస్ లైన్ డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేష్, జిల్లా నాయకురాలు నర్సక్క, రెహన బేగం, లక్ష్మీ, గంగామణి, పోశవ్వ, అనసూయ మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాడి పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



అనంతగిరి మార్చి 06 (విజన్ ఆంధ్ర) : అనంతగిరి మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో జిల్లా పశుగణనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువులకు క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపుకు ముఖ్య అతిథిగా గ్రామ ఉప సర్పంచ్ గోపతి కవిత బిక్షమయ్య, పాల్గొని ఈ క్యాంప్ ని ప్రారంభించారు. ఈ క్యాంపులో మండల పశువైద్యాధికారి డాక్టర్ సురేంద్ర, ఆధ్వర్యంలో సుమారు 27 పశువులకు చూసి పరీక్షలు, నిర్వహించి గర్భకోశ వ్యాధి నివారణకు అవసరమైన చికిత్య అందించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ మాదాస్ సైదులు, గోపాలమిత్రలు గోపాల్ రావు, సరిత నరేందర్రెడ్డి, ప్రదీప్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనిని ఉపాధి కార్మికులకి దొరకని ద్రాక్షల చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

బూర్గంపాడు మండల ప్రతినిధి మార్చి 6( విజన్ ఆంధ్ర ) ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందాం మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పనిని ఉపాధి కార్మికులకి దొరకని ద్రాక్ష లాగా దూరం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

బూర్గంపాడు మండలం ఎస్టి కాలనీ శ్రీ రాంపురం ప్రాంతంలో ఉపాధి పని చేస్తున్న కార్మికుల్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు సందర్శించారు. పనిచేస్తున్న ఉపాధి కార్మికుల్ని అడిగి వివరాలు తెలుసుకున్నారు. వారు ఆవేదనతో ఎంతో బాధతో తెలిపారు . ఇప్పుడు ఈ పని చేయలేమని అంటున్నారు

గతంలో లాగానే ఉపాధి పని చేయించాలి అని కోరుకుంటున్నారు చెబుతున్నారు. వారి బాధ వినలేని పరిస్థితి ఉదయం 6:30 కు పోతే మధ్యాహ్నం రెండు గంటల దాకా ఎర్రటి ఎండలో పనిచేయాల్సిన పరిస్థితి వచ్చిందని అపని ప్రాంతంలో టెంట్లు లేవని మేము తీసుకెళ్లిన మంచినీళ్లు ఎండకి బాటిల్స్ లో నీళ్లు సలసల వేడి ఎక్కి ఉండటం వల్ల ఆ నీళ్లు మేము తాగితే చెప్పకూడదు కానీ వంటిల్లు కూడా రాని పరిస్థితుల్లో ఉన్నామని చెప్పారు. రెండు ఫోటోలు తీయాలట ప్రతి మనిషి ఒక్కొక్క మనిషికి రెండుసార్లు ఫోటోలు వారి కంటి చూపు యాప్ లో పడాలం ట అట్టా పడని పక్షంలో ఉపాధి కార్మికులు అక్కడే ఉండాలి. ఏ ఒక్కరికైనా కంటిచూపు సక్రమంగా ఫోటోలు రాకపోతే అందరికీ మాస్టర్లు కట్టు అంతేకాదు కూలీ 150 నుండి 100 పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు . బత్తుల మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి పనిని పూర్తిగా తీసేయాలని కుట్రలో భాగంగా ఇవన్నీ చేపిస్తున్నారని ఉపాధి కార్మికులు వారంతట వారే పనికి రాకుండా మానేయాలని ,దురుద్దేశం తోటి ఇవన్నీ పెడుతున్నారని అన్నారు. అంతే కాదు గ్రామ పంచాయతీలకు ఉపాధి పనిని కేటాయించే పరిస్థితి ఇప్పుడు లేదని డైరెక్టుగా కేంద్రం నుండే యాప్ ద్వారా ఉపాధి పనిని చూపిస్తారం ట అంతేకాదు గతంలో కేంద్ర ప్రభుత్వం 10% రాష్ట్రాలకు ఉపాధి పనికి ఖర్చు పెట్టాలని చట్టంలో చెబుతుంది. 90% కేంద్ర ప్రభుత్వం ఖర్చు పెట్టాలని చట్టంలో చెబుతుంది. కానీ ఇప్పుడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 40% రాష్ట్ర ప్రభుత్వాలు భరాంచాల ని 40 శాతం కూడా ఖర్చు పెడితేనే కేంద్రం నుండి 60 శాతం ఇస్తామని చెబుతున్న మోడీ సర్కార్

40% ఖర్చు పెట్టకపోతే రాష్ట్రాలకు పూర్తిగా జీరో కేంద్రం నుంచి ఉంటుందని ఆ రకంగా ఈ పనిని పూర్తిగా ఉపాధి కార్మికులకి లేకుండ అద్దాని ,అంబానీ , వారు ఇద్దరికే ఉపాధి నిధులు కూడా కట్టబెట్టే కుట్రతో బాగానే ఉపాధి పనిని ఈ రకంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధి కార్మికులపై బారా లు మోపుతున్నారు . అంతేకాదు టీవీ చానల్లో సోషల్ మీడియాలో మోడీ ప్రభుత్వం 125 రోజులు పని కల్పిస్తామని చెబుతుంది కానీ నిధులు కేటాయించకుండా మోసం దగా చేస్తూ బడ్జెట్లో నిధులు లేకుండా రాష్ట్రాలకి ఇవ్వకుండా మీరు 125 రోజులు పని ఎక్కడ చూపిస్తారు పనిచేసిన వారికి డబ్బులు ఎక్కడి నుంచి వస్తాయి ఈమాత్రం కూడా ఆలోచన లేని ప్రభుత్వాలు ఉపాధి కార్మికులపై భారాలు మోపుతున్నారని సరైంది కాదని, వెంటనే ఇలాంటి నిర్ణయాలు వెనక్కి తీసుకోవాలని , గతంలో ఉన్న విధంగానే ఉపాధి పనిని నడిపించాలని డిమాండ్ చేస్తున్నా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు స్వర్ణలత సురేష్ సకురు బేబీ సుభద్ర తార మంగు సత్యవతి తదితరులు పాల్గొన్నారు

## మహిళలు, విద్యార్థులు, వృద్ధుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

### - దౌల్తాబాద్‌లో ప్రత్యేక ఆరోగ్య శిబిరం

దౌల్తాబాద్,మార్చి 6(విజన్ ఆంధ్ర) : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు దౌల్తాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ నాగరాజ్ తెలిపారు. ఈ శిబిరంలో వివిధ వైద్య విభాగాలకు చెందిన నిపుణులు ప్రజలకు పరీక్షలు చేసి వైద్య సేవలు అందించనున్నారని చెప్పారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు, వృద్ధులు తమ ఆరోగ్య సమస్యలను వైద్య నిపుణులతో పరీక్షించించుకోవాలని సూచించారు. మండలంలోని ప్రజలందరూ ఈ ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య సేవల కోసం వచ్చే వారు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు వెంట తీసుకురావాలని వైద్యాధికారి సూచించారు.

## ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదలకు సొంతింటి కల సాకారం

మలుగు/దామరకుంట, మార్చ్ 6, 2026 (విజన్ ఆంధ్ర): సిద్ధిపేట జిల్లా మర్కుక్ మండలంలోని దామరకుంట గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మితమైన పిట్టల భాస్కర్ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు తీర్మాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గృహప్రవేశం సందర్భంగా భాస్కర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ నిర్మాణ పథకాల వల్ల పేదలకు సొంత ఇల్లు కల సాకారం అవుతుందని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్, ఉపసర్పంచ్ దేవి విజయ రమేష్, వార్డు సభ్యులు రాజబోనా రమేష్, బక్కల ప్రభు, బక్కల సంజీవ, వనం శ్రీశేలం, పత్తి భానుచందర్ పాల్గొన్నారు.

అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క రమేష్, రాజబోయిన



ఐలేని, చీరబోయిన ఆనంద్, న్యాలపల్లి పరమేష్, మాదరి బాలరాజ్, అశోక్, జట్ట నరసింహులు, తిప్పరపోయిన బాల నరసింహులు, ఆకుల రాజు, జిట్ట బాలచంద్రం మరియు పలువురు కార్యకర్తలు పాల్గొని భాస్కర్ గారికి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా గ్రామ పెద్దలు కొత్త ఇంటిలో కుటుంబ సభ్యులు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆశీర్వదించారు.

## ఉప సర్పంచుల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బొబ్బిలి రాజు గౌడ్



మల్హర్, మార్చి 06 విజన్ ఆంధ్ర : రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శ్రీనుబాబు ఆదేశాల మేరకు తాడిచర్ల ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్‌ను భూపాలపల్లి జిల్లా ఉప సర్పంచ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శుక్రవారం నియమించారు. ఈ మేరకు నియామక పత్రాన్ని భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉప సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోట్ల సతీష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప సర్పంచులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫుడ్ కమిషన్ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 6 మార్చి 2026 రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కమిషన్ సభ్యుడు గోవర్ధన్ రెడ్డి కల్వకుర్తి మండలంలో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి, సివిల్ సప్లై గోదాం, ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాలలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు.

సంబంధిత విభాగాల పనితీరు, ప్రజలకు అందుతున్న సేవల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సివిల్ సప్లై గోదాంలో నిల్వల పరిస్థితి, సరఫరా విధానం, ఆశ్రమ పాఠశాలలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ప్రత్యేకంగా విచారణ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్‌డీవో, తహసీల్దార్, జిల్లా సివిల్ సప్లై అధికారి నర్సింహరావు, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ రాజేందర్ తదితరులు



పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తనిఖీల్లో గమనించిన అంశాలను అధికారులకు వివరించి, లోపాలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## మలహార్ ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా సవేందర్

మల్హర్, మార్చి 06 విజన్ ఆంధ్ర : మలహార్ రావు మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా లకావత్ సవేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణా రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు బోట్ల కార్తీక్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గట్టు ప్రదీప్ గౌడ్ తో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సవేందర్ మాట్లాడారు సమస్యల పరిస్కారం కొరకు కృషి చేస్తానని ఉప సర్పంచు ల హక్కులను గుర్తించేల పోరాడుతనని తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు, ట్రెడ్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి కి తోటి ఉప సర్పంచ్ లకు ధన్యవాదాలు తెలిపారు.

## బతుకు బండి.. నిత్యం మృత్యువుతో పోరాటం

**-చర్ల ఆదివాసీల ప్రమాదకర ప్రయాణం ,తప్పని పరిస్థితి**

**-పల్లెల నుంచి మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలి**

**ఆర్టీసీ సర్వీస్ పల్లె అభివృద్ధి దిశగా అడుగులు వేయాలి**

చర్ల, మార్చి 6 (విజన్ ఆంధ్ర): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చర్ల మండలం ఏజెన్సీ గ్రామాలలో గిరిజన ఆదివాసీలు

తెల్లవారుజామున 4 గంటలు.. అడవి ఇంకా నిద్ర మేల్కోకముందే ఆ గూడెల్లో చప్పుడు మొదలవుతుంది. చర్ల మండలంలోని మారుమూల అడవి ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలది నిత్యం ఒక యుద్ధమే. కడుపు నింపుకోవడానికి వారు చేసే ఆ పోరాటం ఎంత కష్టమో, ఆ పనికి వెళ్లే ప్రయాణం అంతకంటే ప్రమాదకరం.

**కూలీ కోసం అడవి దాటి..**

అటవీ ప్రాంతాల నుంచి నిత్యం వందలాది మంది గిరిజనులు వ్యవసాయ కూలీ పనుల కోసం చర్ల మండల కేంద్రానికి తరలివస్తుంటారు. మిర్చి కోయాలన్నా, వరి కోతలకు వెళ్లాలన్నా, పొగాకు తోటల్లో పని చేయాలన్నా వీరే ప్రధాన ఆధారం. రోజుకు వచ్చే 300 నుండి 400 రూపాయల కూలీ వారి కుటుంబాలకు జీవనాధారం. ఆ కాస్త ఆదాయం కోసం వారు పడే తపన వర్ణనాతీతం.

ట్రాక్టర్ ట్రక్కుల్లో 'నిండిన' ప్రాణాలు కూలీలు పని ప్రదేశాలకు చేరుకోవడానికి ఎంచుకుంటున్న మార్గం ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది. పరిమితికి మించి ఒక ట్రాక్టర్ ట్రక్కులో పట్టే సంఖ్య



కంటే రెట్టింపు స్థాయిలో కూలీలు ఎక్కుతున్నారు.

మితిమీరిన వేగం తో అటవీ మార్గాల్లో ఎగుడుదిగుడు రోడ్లపై ట్రాక్టర్లు వేగంగా వెళ్తుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయం పట్టుకుంటోంది. ఈ కూలీల్లో అత్యధిక శాతం మహిళలే ఉండటం గమనార్హం. తమ పిల్లలు సైతం ఇదే పని కోసం , ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వీరు ప్రయాణం చేస్తున్నారు. “మాకు వేరే దారి లేదు బాబూ.. పనికి వెళ్లకపోతే పస్తులు ఉండాలి. ఆటోలు అన్నీ రావు, వచ్చినా డబ్బులు ఎక్కువ అడుగుతారు. అందుకే ఈ ట్రాక్టర్లే మాకు దిక్కు.” – ఒక మహిళా కూలీ ఆవేదన.

**ఆగిపోని వలసలు.. పలకరించని భద్రత**

సీజనల్ పనుల కోసం మారుమూల గ్రామాల నుండి ఈ వలసలు అనివార్యంగా మారాయి. వ్యవసాయ పనుల కోసం రైతులు పంపే ట్రాక్టర్లే వీరికి రవాణా సాధనాలు. అయితే, రోడ్డు భద్రతా నియమాలను పట్టించుకోకుండా, లాభమే పరమావధిగా భావించే కొందరు యజమానుల నిర్లక్ష్యం వల్ల గిరిజనుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉంది.

**పల్లె వెలుగు బస్సు పల్లెల్లోకి ప్రయాణించాలి**

చత్తీస్గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాకు చర్ల నుంచి బస్సు నడుస్తున్న క్రమంలో చర్ల మండలంలో బస్ ప్రయాణం చేయగలిగే రహదారి మార్గం ఉన్న పల్లె ప్రాంతాలకు కూడా పల్లె వెలుగు బస్సు సర్వీస్ నడపాలని ఉదయం సర్వీస్ నడిపినప్పుడు పల్లె ప్రజలు ఆర్టీసీ బస్సును ప్రత్యేకించి ఉపయోగించుకొనే అవకాశం ఉందని ఈ ప్రాంత ఆదివాసుల కోరుతున్నారు

**పరిష్కారం దిశగా అడుగులు పడాలి**

కేవలం ప్రమాదం జరిగినప్పుడు స్పందించడం కాకుండా, ముందే తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది

రవాణా శాఖ నిఘా ప్రమాదకర రీతిలో కూలీలను తరలిస్తున్న వాహనాల వేగం పై ఆనకట్ట వెయ్యాలి,సురక్షిత రవాణా కోసం చర్యలు తీసుకోవాలి కూలీల కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులను లేదా సురక్షితమైన ప్రైవేట్ వాహనాలను ఏర్పాటు చేసేలా రైతులకు, కాంట్రాక్టర్లకు అవగాహన కల్పించాలి. ఆదివాసీలకోసం ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఆలోచన చేయాలి రైతులు ఆదివాసీలకు ప్రభుత్వపరంగా రవాణా సౌకర్యం కల్పిస్తే ఈ ప్రమాదకర వలసల ప్రమాదఘటికలు తగ్గే అవకాశం ఉంటుందని మండల ప్రజలు కోరుతున్నారు

# బేగంపేట్ గ్రామంలో నేత్రదానం

### సమాజానికి ఆదర్శంగా గుండా సత్తయ్య కుటుంబం

### =లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ

### - సదాసేయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాల సేకరణ.

రామగిరి మర్చి-06(విజన్ ఆంధ్ర ) : రామగిరి మండలం బేగంపేట్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు గుండా సత్తయ్య శుక్రవారం మృతిచెందగా వారి కుమారులు గుండ కుమారస్వామి, గుండా శ్రీనివాస్ కుటుంబసభ్యుల నిర్ణయం మేరకు నేత్రాలను లైన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, సదాసేయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేకరించడం జరిగింది. టెక్నీషియన్ ప్రసాద్ నేత్రాలను సేకరించి సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణా రెడ్డి పాల్గొని నేత్రదానం యొక్క మహత్తును వివరించారు. గుండా సత్తయ్య కుటుంబ సభ్యులు, బంధువులు మరియు గ్రామస్తులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.సమాజ సేవను లక్ష్యంగా పెట్టుకుని లైన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తుందని ఆయన తెలిపారు. నేత్రదానం ద్వారా మరణానంతరం కూడా ఇద్దరికి చూపు అందించే గొప్ప సేవ జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని నిర్వాహకులు కోరారు.యక్రమంలో వరి వెంకటేష్ మాట్లాడుతూ, "మా తమ్ముడు వరి చంద్రమోహన్ పటేల్ మన మధ్య లేకపోయినా, ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ మా హృదయాల్లో నిలిచే ఉంటాయి. ఆయన ఆశయాలను గుర్తుచేసుకుంటూ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఈ విద్యాసామగ్రిని అందజేయడం జరిగింది. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఆయనకు అర్పించే నిజమైన నివాళి" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వరి వెంకటేష్, వరి వికాస్, గ్రామ సర్పంచ్ పెద్దగారి యాదమ్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ కోల కృష్ణ, వార్డు సభ్యులు జంగ రాజు, బోయ జోష్నా సంతోష్, చీకోటి మహేష్, కిట్టు, ఆకాష్, సాయి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ యువత మరియు ఇతరులు పాల్గొన్నారు.



## కల్వకుర్తిలో సుభాష్ చంద్రబోస్ విగ్రహ ఆవిష్కరణ

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 6 మార్చి 2026 : కల్వకుర్తి పట్టణంలోని గచ్చుబాయి ప్రాంతంలో మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ నేత, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ఆవిష్కరించి ఆయనకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన త్యాగాలు, దేశభక్తి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

సమాజంలో దేశభక్తి భావం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ పాలకవర్గ సభ్యులు, మిత్ర ఫౌండేషన్ సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇచ్చోడలో "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం ప్రారంభం.





ఇచ్చోడ ,మార్చి 06, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో గల స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డా. ఆచ్చి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం 6 మార్చ్ 2026 నుండి 15 మార్చ్ 2026 వరకు.... 99 రోజుల కార్యాచరణలో భాగంగా కార్యక్రమం నిర్వహించబడింది...

ప్రారంభానికి ముందుగా, కళాశాల ఆవరణను శుభ్రపరిచి విద్యార్థులు, సిబ్బంది కోసం అనుకూల వాతావరణాన్ని సృష్టించారు. కార్యాచరణ విజయవంతం చేయడానికి, కళాశాల అధ్యాపకులచే వివిధ కమిటీలు ఏర్పాటు చేసి, ప్రతీ కమిటీకు ప్రత్యేక బాధ్యతలను అప్పగించారు.

ఈ కార్యక్రమం ద్వారా, విద్యార్థులు, సిబ్బంది మరియు స్థానిక కమ్యూనిటీకి ప్రభుత్వ పాలనలో భాగస్వామ్యాన్ని పెంపొందించడం, ప్రజాస్వామ్య విలువలను అవగాహన చేయడం ప్రధాన ఉద్దేశ్యంగా ఉ ందని...కళాశాల ప్రిన్సిపల్ డా.ఆచ్చి శ్రీనివాస్ తెలిపారు.

## మీర్జాపూర్ గ్రామంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 6 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని మీర్జాపూర్ గ్రామంలో శుక్రవారం రోజున సర్పంచ్ వేల్పుల సంపత్ ఆధ్వర్యంలో ఏడుగురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులతో లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ బంక చందు సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోలు సంపత్ కాంగ్రెస్ నాయకులు వెన్న రాజు బి హరీష్ టి మహేందర్ వార్డు సభ్యులు అంగన్వాడి టీచర్ ఆశా కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## మనస్థాపంతో ఉరివేసుకొని వ్యక్తి మృతి

బాన్సువాడ మార్చ్ 6 (విజన్ ఆంధ్ర). మనస్థాపంతో ఒకరు ఉ రివేసుకొని మృతి చెందినట్లు శుక్రవారం బాన్సువాడ స్టేషన్ హౌస్ అధికారి తుల శ్రీధర్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం. కేసు వివరాలు ఈ నెల 4 న హోలీ పండుగ రోజున సోమేశ్వర్ గ్రామానికి చెందిన ధ్యావల్ల రాములు తండ్రి సాయిలు వయసు 26 సంవత్సరాలు కులం వడ్డెర నివాసం సోమేశ్వర్ బాగా త్రాగి తన భార్య తో గొడవపడి ఆమెను కొట్టాగ మరుసటి రోజు కూడా మళ్లీ తాగిన మైకం లో ఆమెతో గొడవపడి ఆమెను కొట్టడం తో తన పుట్టింటి కి వెళ్ళిపోయింది. ఇట్టి విషయం లో మానస్థాపం చెందిన మృతుడు త్రాగిన మైకం లో తన కు తాను గా ఇంట్లో ఉరివేసుకొని చనిపోయినాడు అని మృతుని తండ్రి అయిన దేవల సాయిలు ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనది సీ.ఐ తెలిపారు.

## కిసాన్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఎస్‌బీఐ ఆధ్వర్యంలో వసతుల కల్పన





ఆంధ్ర విజన్ బాల్కొండ టౌన్ మార్చ్ 6 : బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్, ఈరోజు: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా కిసాన్ నగర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని మిత్ర హోలిస్టిక్ హెల్త్ సొసైటీ సహకారంతో ఆధునీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంగన్‌వాడీ పిల్లలకు అవసరమైన వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎస్‌బీఐ కిసాన్ నగర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ రవి గారు, మిత్ర హోలిస్టిక్ హెల్త్ సొసైటీ చైర్మన్ శ్రీ లక్ష్మీ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ రామ్ రాజ్ గౌడ్, ఉప సర్పంచ్ స్వామి, వార్డ్ మెంబర్లు సమత, హామిద్, మరియు అంగన్‌వాడీ టీచర్ గాయత్రి సుగుణాకర్ పిల్లల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.

ముఖ్య అంశాలు: సర్వతోముఖాభివృద్ధి: తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 60 అంగన్‌వాడీ స్కూళ్లను ఎస్‌బీఐ ఎంపిక చేసి, వాటిని అన్ని హంగులతో తీర్చిదిద్దుతోంది. వసతుల కల్పన: పిల్లలు ఆడుకునే ఆట వస్తువుల నుండి, వారు భోజనం చేసే ప్లేట్లు, వాటర్ బాటిళ్ల వరకు ప్రతి చిన్న వస్తువును ఎస్‌బీఐ సమకూర్చింది. కిసాన్ నగర్ యూనిట్: ఈ పథకంలో భాగంగా కిసాన్ నగర్ అంగన్‌వాడీ కేంద్రానికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను అందజేశారు. మిత్ర హోలిస్టిక్ హెల్త్ సొసైటీ చైర్మన్ లక్ష్మీ రెడ్డి గారు మాట్లాడుతూ: "ఎస్‌బీఐ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా తెలంగాణలోని అంగన్‌వాడీ చిన్నారుల కోసం ఈ ముందడుగు వేసింది. పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం ద్వారా వారి విద్యాభ్యాసం మెరుగుపడుతుందని, అందుకే వాటర్ బాటిల్స్ నుండి ప్లేట్ల వరకు ప్రతి వస్తువును నాణ్యతతో అందిస్తున్నాం" మరియు కోతులు రాకుండా గ్రిల్ ని ఏర్పాటు చేశారు అని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మరియు సిబ్బంది ఎస్‌బీఐ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం

మహాదేవపూర్ మార్చి 06 (విజన్ ఆంధ్ర ) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల్ కాళేశ్వరం లోని పీఎం ఎస్ హెచ్ ఆర్ ఐ( జెడ్ పి హెచ్ ఎస్ ) పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాసిరి అన్నపూర్ణ గారి అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మొత్తం పాల్గొని పదవ తరగతి విద్యార్థులకు వారి భవిష్యత్తు చదువుల్లో విజయాలు సాధించాలని ఆశీర్వదించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులు సూచించారు. ఈ సందర్భంగా తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమం ఆనందకర వాతావరణంలో జరిగింది. చివరగా పదవ తరగతి విద్యార్థులు తమ అనుభవాలను పంచుకొని ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వెంకటేశ్వర స్వామి, బీరప్ప ఆలయాల వద్ద బోర్లు వేయించిన గూడెం రాములు యాదవ్ -పొంగిపొర్లిన జలధారలు



మర్పల్లి మార్చ్ 06 (విజన్ ఆంధ్ర):మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న వెంకటేశ్వర స్వామి గుట్ట, బీరప్ప ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు గూడెం రాములు యాదవ్ ముందడుగు వేశారు. శుక్రవారం ఆలయాల వద్ద భక్తులకు నీటి సౌకర్యం కల్పించే ఉద్దేశంతో బోర్లు వేయించే కార్యక్రమాన్ని నిర్వహించ గా రెండు బోర్లు లలో నీటి లభ్యత లభించింది. ఈ సందర్భంగా గూడెం రాములు యాదవ్ మాట్లాడుతూ.. దైవ సంకల్పంతో నే రెండు బోర్లు విజయవంతం అయ్యాన్నారు. గ్రామ దేవాలయాల అభివృద్ధి గ్రామ ప్రజల ఆధ్యాత్మిక భావాలను మరింత బలపరుస్తుందని తెలిపారు. ఆలయాలకు వచ్చే భక్తులకు తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు తన స్వంత నిధులతో బోర్లు వేయిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లోని దేవాలయాలు అభివృద్ధి చెందితే గ్రామానికి ప్రత్యేక గుర్తింపు వస్తుందని, భక్తులకు సౌకర్యాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.
వెంకటేశ్వర స్వామి గుట్ట మరియు బీరప్ప ఆలయాలను అభివృద్ధి చేసి భక్తులకు అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు అవసరమైన సహాయం అందించేందుకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని ఆయన తెలిపారు. భక్తులు, గ్రామస్థులు కలిసి ఆలయాల పరిరక్షణకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మందిరం చైర్మన్ శతేల్లి రంగారెడ్డి, నర్సింలు యాదవ్, వడ్ల వెంకటేశం, గోవర్ధన్ రెడ్డి, వీరేశం తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, భక్తులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉమేష్ గౌడ్‌చే మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం..

రేగొండ,మార్చి 6:( విజన్ ఆంధ్ర) జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో పాలకుర్తి శ్రీనివాస్ అను గీత కార్మికుడి తల్లి మల్లమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను స్థానిక శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ చైర్మన్ మోడెం ఉమేష్ గౌడ్ , గౌడ సంఘం సభ్యులు కార్మికుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఉమేష్ గౌడ్ మృతి చెందిన మల్లమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం తనవంతు సహాయంగా రు.2000 అందజేసి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఉమేష్ గౌడ్ వెంట కుల పెద్దమనిషి తడక మల్లేష్ గౌడ్, మాడగాని శంకర్ గౌడ్, పూజారి బిక్షపతి, కత్తి శంకర్, గండి తిరుపతి, మడగాని ఎల్ల స్వామిగౌడ్ మేకల శంకర్ మంతన మొగిలి గండి వెంకన్న, గౌడ్ మడగాని సమ్మయ్య గౌడ్ గుండబోయిన రాజు గౌడ్ మోతపోతుల సంతోష్ గౌడ్ మాడగాని సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## వరి చంద్రమోహన్ పటేల్ జ్ఞాపకార్థం విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ

విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో వరి చంద్రమోహన్ పటేల్ జ్ఞాపకార్థం, ఆయన పుట్టినరోజు సందర్భంగా పోతుగల్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న 50 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, నోట్‌బుక్స్ మరియు పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వరి వెంకటేష్ మాట్లాడుతూ, “మా తమ్ముడు వరి చంద్రమోహన్ పటేల్ మన మధ్య లేకపోయినా, ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ మా హృదయాల్లో నిలిచే ఉంటాయి. ఆయన ఆశయాలను గుర్తుచేసుకుంటూ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఈ విద్యాసామగ్రిని అందజేయడం జరిగింది. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఆయనకు అర్పించే నిజమైన నివాళి” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరి వెంకటేష్, వరి వికాస్, గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్,



ఉప సర్పంచ్ కోల కృష్ణ, వార్డు సభ్యులు జంగ రాజు, బోయ జోష్నా సంతోష్, చీకోటి మహేష్, కిట్టు, ఆకాష్, సాయి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ యువత మరియు ఇతరులు పాల్గొన్నారు.

## మండల ప్రభుత్వ అధికారులతో సమావేశం

మంగపేట మార్చి06; (విజన్ ఆంధ్ర) మండల ప్రజా పరిషత్ అధికారి కార్యాలయంలో ఏంపిడిఓ బానోత్ బద్రునాయక్ డిఎల్పిఓ శ్రీధర్ అధ్యక్షతన శుక్రవారం ప్రజా పాలన–ప్రణాళిక లో భాగంగా మండల ప్రభుత్వ అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ అధికారులు ఆయా శాఖలపై చేయలవలసిన అభివృద్ధి పనులు వారు చేయవలసిన ప్రణాళిక లు రచించి తధనుగుణంగా సమావేశం నిర్వహించి పలు సూచనలు శాఖ అధికారులకు ఏం పి డి ఓ బద్రు నాయక్ వివరించినారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తోట రవీందర్ ఏఈ ఆర్ డబ్ల్యూ ఎస్ యాకన్నా డిఆర్డిఓ డిపిఏం సుజాత ఏంఈఓ పోడెం మేనకా అగ్రికల్చర్ ఏఓ చేరాలు ఐకేపీ ఏపీఎం సత్యనారాయణ పీహెచ్సి డాక్టర్స్ పంచాయతీ కార్యదర్శులు ఎన్ఆర్ఈజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రామన్నగూడలో ఘనంగా ‘గ్రామ పండుగ’

చేవెళ్ల, మార్చి 6 (విజన్ ఆంధ్ర) : చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు కౌన్సిలర్ పెద్దోళ్ల దయాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం రామన్నగూడ వార్డులో ఘనంగా గ్రామ పండుగ పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం హాజరై నూతనంగా కౌన్సిలర్‌గా బాధ్యతలు స్వీకరించిన పెద్దోళ్ల దయాకర్‌ను ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సన్మానించారు. అనంతరం దయాకర్ మాట్లాడుతూ.. వార్డును దశలవారీగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అత్తెల్లి మనీషా అనంత్ రెడ్డి, కరికె మీనాక్షి సత్యనారాయణ, హైదరాబాద్ బీఎస్ఎన్ఎల్ బోర్డు సభ్యుడు సామ మాణిక్య రెడ్డి, నాయకులు డాక్టర్ వైభవ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కుంచం శ్రీనివాస్, సుదర్శన్, జైశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జల్లాపురంలో ‘సతి’ పతి పెత్తనం

### మహిళా ప్రజాప్రతినిధుల హక్కులకు పాతర!

గద్వాల మార్చి 06 (విజన్ ఆంధ్ర) : చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించింది వారు స్వయంగా పాలన సాగించడానికని రాజ్యాంగం చెబుతుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి ఇందుకు విరుద్ధంగా ఉంది. జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం జల్లాపురం గ్రామంలో మహిళా వార్డు మెంబర్ల స్థానంలో వారి భర్తలు రాజ్యమేలుతున్నారు. అధికారం మహిళలదైతే.. ఆ కుర్చీల్లో కూర్చుని పెత్తనం చలామణి చేసేది మాత్రం వారి భర్తలే కావడం గమనార్హం. అధికారిక సమావేశంలో శుక్రవారం
గ్రామంలో జరిగిన ‘99 రోజుల యాక్షన్ ప్లాన్’ మీటింగ్‌లో ఈ బాగోతం బట్టబయలైంది. వార్డు మెంబర్లుగా ఎన్నికైన మహిళలు హాజరుకావాల్సిన చోట, వారి భర్తలు యధేచ్ఛగా వచ్చి అధికారుల ముందే కుర్చీల్లో కూర్చున్నారు. మహిళా సాధికారతను అగౌరవపరుస్తూ, వారిని గృహాలకే పరిమితం చేస్తున్న ఈ చర్యపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**-పంచాయతీ కార్యదర్శి మౌనం.. విస్మయానికి గురి చేస్తోంది!**

అన్ని నిబంధనలు తెలిసిన పంచాయతీ కార్యదర్శి కళ్లముందే ఈ తతంగం జరుగుతున్నా, ఆయన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. “సామాన్యులకు ఒక రూల్.. వీరికి ఒక రూలా?” అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారుల సమక్షంలోనే



ప్రజాస్వామ్య విలువలు గాలికి వదులుతుంటే, ఉన్నతాధికారులు ఏం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్**

మహిళా ప్రతినిధుల పేరుతో పెత్తనం చలామణి చేస్తున్న వ్యక్తులపైన, వారిని అడ్డుకోని పంచాయతీ కార్యదర్శిపై జిల్లా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని జల్లాపురం గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసుకున్న లబ్ధిదారులు- పనులను పరిశీలించిన ఏ ఈ

మహాదేవపూర్ మార్చి 06 (విజన్ ఆంధ్ర ) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. లబ్ధిదారులు శుక్రవారం తమ ఇళ్ల స్థలాల్లో ముగ్గులు పోసుకొని పనులను ప్రారంభించారు.
ఈ సందర్భంగా హౌసింగ్ ఏ ఈ సందీప్ నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం ఇళ్లను నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లుల సరిత, ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి,



గ్రామ కార్యదర్శి స్వాతి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.